HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ప్రముఖ మాసపత్రిక
భారతి
చదవండి

హైదరాబాదు
మంగళవారం
30-9-1980

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
సంపుటం : 67
సంచిక : 179
పుటలు : 6
వెల : 35 పైసలు

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియళ్ళూ పత్యేక చిత్రాంతో జనానురాగాలతో వెలువడుతున్నది.
తప్పక చదవండి

యుద్ధవిరమణకు భద్రతా మండలిలో దేశం: ఇరాక్ సమ్మతి, ఇరాన్ తిరస్కృతి

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 29:

పోరాటం వెంటనే విరమించి శాంతియుత మార్గాలలో తగాదా పరిష్కరించుకోవాలని, ఇరాన్, ఇరాక్‌లను భద్రతామండలి ఆదేశించింది. ఏకగ్రీవంగా ఇలా ఆదేశించడం మండలి చరిత్రలో చాలా అరుదుగా జరిగే సంఘటన.

మధ్యవర్తిత్వానికి, రాజీకి ఎవరు ప్రయత్నించినా ఆ ప్రతిపాదనను అంగీకరించాలని లేదా ప్రాంతీయ సంస్థల తోడ్పాటు తీసుకోవాలని మండలి అర్థించింది. ఇతర రాజ్యాలు సహాయ మూపాలని, పోరాట వ్యాప్తికి తోడ్పడే ఎలాటి చర్యలకూ పూనుకోవలదని కోరింది. 48 గంటలలోగా మండలికి నివేదిక నివ్వాలని సమితి కార్యదర్శి శ్రీ వాల్డ్‌హెంను కోరింది.

మెక్సికో ప్రతిపాదించిన తీర్మానం అందరి ఆమోదం పొందింది. దానికి ముందుగా తెరవెనుక సంప్రతింపులు కొద్ది రోజులుగా సాగుతూ వచ్చాయి. పాకిస్తాన్ అధ్యక్షులు శ్రీ జియా—ఉల్—హక్ దవుత్యం ఫలించలేదని తెలియగానే, మండలి సమావేశానికి పాకిస్తాన్ తాను తెలిపిన అభ్యంతరాలను ఉపసంహరించుకున్నది. తీర్మానంలో 'యుద్ధ విరమణ' అనే పదం ఎక్కడా లేదు.

ఇరాన్ ఈ సమావేశానికి హాజరవలేదు. పైగా మండలి "అమెరికా సామ్రాజ్యవాదం కీలు బొమ్మ"గా అయతుల్లా భూమేని వర్ణించారు.

భద్రతా మండలి తీర్మానాన్ని అమోదిస్తున్నట్లు ఇరాకీ అధ్యక్షుడు శ్రీ సద్దామ్ హుస్సేన్ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వాల్‌డీమ్‌కు తెలిపారు. ఇరాన్ అంగీకరిస్తే తాము చర్చలకు సిద్ధంగా వున్నామనిఆయన చెప్పారు. తీర్మానాన్ని ఇరాన్ ఆమోదించేదుకు, భద్రతామండలి తగిన చర్యలు గైకొన గలదని ఆశిస్తున్నామని శ్రీ హుస్సేన్ అన్నారు.

ఇరాన్ భద్రతా మండలి ప్రతిపాదనకు సమాధానం ఇవ్వలేదు గాని, వారుతీర్మానాన్ని తిరస్కరించి నట్లే భావించవచ్చు.

ప్రధాని శ్రీమహమ్మద్ అలీ రాజై నేడు టెహరాన్ రేడియోలో ప్రసంగిస్తూ దీర్ఘకాలిక యుద్ధానికి సిద్ధం కావలసిందిగా ప్రజలకు నిజ్జప్తి చేశారు. ఇరాక్ సైనికంగా బలోపేతమైన దేశం అవడం వల్లతాము ఈ మాట చెప్పడం లేదని, నిజంగా యుద్ధం జరుగుతున్నది అమెరికాతో నని ఆయన అన్నారు.

ఇరాక్‌కు సహాయం కొనసాగిస్తే, ఇరాన్ పై యుద్ధం ప్రకటించి నట్లే కాగలదని, శ్రీ రాజై గల్ఫ్ దేశాలను, జోర్డాన్‌ను హెచ్చరించారు. కువాయిత్, జోర్డాన్, ఎమిరేట్స్, ఇతర దేశాలు ఇరాన్‌కు ఇప్పుడు కూడా సహాయం చేస్తే యుద్ధం విస్తరిస్తుందని, అందుకు ఆదేశాలే బాధ్యత వహించ వలసి వస్తుందని ఇరాన్ ప్రధాని హెచ్చరించారు.

గల్ఫ్ ప్రాంతంలోని ఇతర దేశాల రేవుల్లో తలదాచుకుంటున్న ఇరాకీ నౌకా దళాలను ఇరాన్ ధ్వంసం చేయుగలదని ఇరాన్‌నౌకా దళాధిపతి ప్రకటించారు. ఇరాకీ నౌకలుకొన్ని ఎమిరేట్స్ రేవుల్లో వున్నట్లు ఆయన చెప్పారు.

ఇరాన్ నైరుతి ప్రాంతంలోని డెజ్‌ఫూల్ పట్టణంపైవద్దగల రాడార్ కేంద్రాన్ని తమ సేనలు ఆక్రమించు కున్నట్లు ఇరాన్ చేసిన ప్రకటనను ఇరాక్ ఖండించింది.

కుజెస్తాన్ రాష్ట్రం ముఖ్య పట్టణం అవాజులో ఇరాన్—ఇరాక్‌దళాల మధ్య వీధి పోరాటాలు జరుగుతున్నట్లు వార్తలు తెలుపు తున్నాయి. కుజెస్తాన్ రాష్ట్రంలో ఇరాన్ చమురు క్షేత్రాలు విస్తారంగా వున్నాయి. ఈ పట్టణ స్వాధీనానికి ఇరాక్ సేనలు రెండు రోజులుగా తీవ్ర పోరాటం సాగిస్తున్నాయి.

ఇరాన్—ఇరాక్ మధ్యగల షాక్ అల్ అరజ్ జల మార్గం పైనవున్న కీలకమైన నంతెనను నాశనం చేయడానికి ఇరాన్ విమానాలు నేడు బాంబులు కురిపించాయి. ఒక ఇరాకీ నౌక నాశనమైందని కానీవంతెన దెబ్బతిన లేదని తెలుస్తున్నది.

ఇరాక్ రేవు పట్టణం బస్రాపై గత మంగళవారం ఇరాన్ యుద్ధ విమానాలు జరిపిన దాడుల్లో మృతులైన 19 మంది భారతీయులు సేరు. నేడు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది.

బస్రానుంచి స్వదేశం తిరిగి రాదలచిన వందలాది భారతీయులకు సహాయపడేందుకు ఆనట్టణంలో భారత దవుత్య కార్యాలయంలో సిబ్బంది సంఖ్య పెంచారు. నేడు 513 మంది రెండు విమానాల్లో భారత దేశానికి బయల్దేరారు

ఇంకా ఎన్నాళ్ళు?

యుద్ధ పరిస్థితిని ఉపగ్రహాలు పంపుతున్న సమాచారం ద్వారా పరిశీలిస్తున్న పశ్చిమ సైనిక వ్యవహారాల నిపుణులు ఇరాక్ మరో రెండువారాల కంటే యుద్ధం సాగించ లేదని అభిప్రాయ పడుతున్నట్లు హిందూస్తాన్ సమాచార్ తెలియ జేసింది. సోవియట్ యూనియన్‌నుంచి మిత్ర దేశాల నుంచి పెద్దఎత్తున సహాయంలందితే తప్ప ఇరాక్ పోరాటం క్షీణించడం ఖాయమని వారు అన్నారు.

ఇరాన్ పరిస్థితి కూడా మెరుగ్గా ఏమీ లేదు. పైగా ఆదేశానికి సహాయ పడే దేశాలేమీ కన్పించడం లేదు.

రష్యా హెచ్చరిక

పోరాటం ఉధృతమయితే ఈ ప్రాంతంలో అమెరికా జోక్యం అధికం కావచ్చని రష్యా హెచ్చరించింది. 'టాస్' తన వ్యాఖ్యానంలో ఈ పోరాటం గురించిన విభిన్న వార్తలు వెలువడుతున్నాయని పేర్కొన్నది. ఏమయినా ఇది అరబ్ దేశాలలో తీవ్రమయిన ఆందోళన రేకెత్తిస్తున్నదని తెలిపింది.

బని-సదర్ బెదరింపు

సింధుశాఖ ప్రాంతంలో ఇరాన్‌ను గనుక ఏకాకినిచేసే పక్షంలో హెర్ముజ్ జల సంధిని మూసివేస్తామని ఇరాన్ అధ్యక్షులు శ్రీ బని—సదర్ హెచ్చరించారు. పాశ్చాత్య రాజ్యాలకు చమురు సరఫరా పగానికైగా ఈ మార్గానే జరుగవలసివున్నది.

'న్యూస్ వీక్'తో జరిపిన గోష్ఠిలో అన్ని వైపులనుంచి తమపై దండయాత్ర సాగితే తాము చేతులు ముడుచుకు కూర్చోబోమని, తమ హక్కు ఉన్నంతలో పూర్తిగా ఉపయోగించుకోగలమని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఈ పోరాటంవలన 52 మంది అమెరికా బందీల పరిస్థితిలో ఎలాటి మార్పు రాలేదని తెలిపారు. అంతర్జాతీయపరిస్థితి అధ్వాన్నమయితే బందీల పరిస్థితి కూడా అధ్వాన్నమవుతుందని హెచ్చరించారు.

పుష్కరాలకొచ్చిన చుట్టాలతో మాఇల్లు నిండిపోయింది భాయ్! నేను మాఆవిడా పిల్లలు మీ ఇంటి కొద్దామనుకుంటున్నాం!

రాష్ట్ర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు నోటీస్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29:

డాక్టర్ చెన్నారెడ్డి మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు సోమవారం ఉదయం శాసనసభలో ప్రతిపక్షాలకు ఉపసభాపతి శ్రీ కె. ప్రభాకరరెడ్డి అనుమతి నిరాకరించారు. తీర్మానం క్రమంలో లేదని ఉపసభాపతి పేర్కొన్నారు.

సీ. పీ. ఐం., లోక్‌దల్, జనతా, భారతీయ జనతా, కమ్యూనిస్టుపార్టీ, మజ్లిస్ సభ్యులు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి తాకీదు యిచ్చారు. సభా నిబంధనల ప్రకారం సభ సమావేశం కావడానికి ముందుగా నోటీసు యిస్తేనే పరిశీలనకు తీసుకోవడం జరుగుతుందని, కాగా సభ 8.30 గంటలకు ప్రారంభం కాగా, 9.25 గంటలకు నోటీసు తమకు అందిందని ఉపసభాపతి పేర్కొన్నారు.

ఇందుకు సంబంధించిన నిబంధనను తాత్కాలికంగా రద్దు చేసి, అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు తీసుకోవాలని మార్క్సిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య లోక్‌దల్ నాయకుడు శ్రీ గొతు లచ్చన్న, జనతా నాయకుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి, ప్రభృతులు ఉపసభాపతిని, సభా నాయకుని కోరారు.

అయితే తీర్మానాన్ని రేపు పరిశీలనకు తీసుకోగలమని ఉపసభాపతి అన్నారు.

సభా నిర్వహణ కార్యక్రమంలోని 75వ నిబంధనలో సభ ప్రారంభం కావడానికి ముందు అవిశ్వాస తీర్మానం నోటీసు యివ్వాలనే విషయం నిర్వివాదంగా వుందని, ఆ నిబంధన ఉల్లంఘించ వీలులేదని, కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసులురెడ్డి) శ్రీ బి. టి. ఎల్. ఎన్. పొదరి ప్రభృతులు వాదించారు.

క్రీడాకారుని దృష్టితో యోచించి తీర్మానాన్ని పరిశీలనకు తీసుకోవాలని శ్రీ లచ్చన్న అన్నారు.

ఈ అంశాన్ని సాంకేతికంగా యోచించరాదని శ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు.

తీర్మానాన్ని రేపు పరిశీలిస్తామని ఉపసభాపతి శ్రీ ప్రభాకరరెడ్డి తెల్పారు.

వెంకట్రామ్ అస్వస్థత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29:

రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ భవనం వెంకట్రాంకు సాటాత్తుగా రక్తపుపోటు హెచ్చి, అస్వస్థులు కావడంతో ఆయనను సోమవారం ఇక్కడ నిజాం ఆర్థోపెడిక్ ఆస్పత్రిలో చేర్చారు. ఆయన పరిస్థితి సాయంత్రాని కల్లా మెరుగయిందని, 24 గంటలు ఆయన పరిస్థితి గమనించి, డిశ్చార్జి చేస్తామని వైద్యులు తెలిపారు.

ఆయన సోమవారం ఉదయం శాసన సభకు హాజరయారు. అక్కడే ఆయనకు రక్తపుపోటు హెచ్చింది. శ్రీ వెంకట్రాంను ఆస్పత్రిలో చేర్చిన కారణంగా విద్యాశాఖకు సంబంధించిన నాలుగు ప్రశ్నలు, రెండు సావధాన తీర్మానాలు శాసనమండలిలో వాయిదా పడ్డాయి.

ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ఆసుపత్రికి వెళ్ళి ఆయనను పరామర్శించారు.

అసెంబ్లీ సమావేశం పొడిగింపు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, సెప్టెంబరు 29:

శాసనసభ సమావేశాలు ఈనెల 30న, అక్టోబరు 1న కూడా కొనసాగించాలని శాసనసభా కార్యక్రమాలు సలహాసంఘం సోమవారం నిర్ణయించింది.

సభలో మంగళవారం రాష్ట్ర మంత్రి వర్గం పట్ల అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి ప్రతిపక్షాలకు అనుమతి లభించిన పక్షంలో సభ ఎచ్చేనెల 4వ తేదీ వరకు కూడా సమావేశం కావచ్చు. అలా జరిగిన పక్షంలో అక్టోబరు 2వ తేదీ గాంధి జయంతి రోజున సభ జరగదు.

శాసనసభ కార్యక్రమాల సలహా సంఘం తిరిగి అక్టోబరు ఒకటవ తేదీ సమావేశమవుతుందని భావిస్తున్నారు.

భార్యను చంపడానికి 65 వేల డాలర్లు లంచం

తులేసి, సెప్టెంబరు 29:

రెండు లక్షల 60 వేల ఫ్రాంకులకు (65000 డాలర్లు) ఒకని భార్యను చంపడానికి అంగీకరించి, ఆ ఆశతోనే పోలీసులకు పట్టుబడిన హంతకుని గాథ ఇప్పుడిక్కడ తెలియవచ్చింది. అతనితోపాటు భార్యను చంపించిన భర్త శ్రీ కృష్ణ జన్మస్థానానికి పోయే స్థితిలో పడ్డాడు.

ఒడోమోనియో (54)అనే అతను ఒక బిల్డింగ్ కంట్రాక్టరు. అతని భార్య మేరియా (53) సంవత్సరం పైగా అతను భార్యతో ఎడబాటు అనుభవిస్తున్నాడు. మళ్లీ కలిసి కురాపాగా జీవిద్దాం అని అతనెంత బ్రతిమాలినా ఆమె అంగీకరించలేదు. మోనియోకు కోపం వచ్చింది. హిల్‌డెవర్ట్ యూటాల్ (47) అనే వానిని తన భార్యను చంపమని నియమించాడు. వెంటనే అడ్వాన్సుగా 10 వేల ఫ్రాంకులు చెల్లించాడు. మిగతాది పని పూర్తి అయ్యాక చెల్లించేట్లు ఒప్పందం అయినాడు. తన భార్య నివసించే ఫ్లాట్ తాళం చెవి కూడా ఇచ్చాడు.

గత మంగళవారంనాడు రాత్రి 2 దాటాక శ్రీమతి మోనియో తన ఫ్లాటుకు తిరిగి వచ్చింది. అక్కడకు అంతకు ముందే వచ్చి ఆమె పడక గదిలో దాగి ఉన్న యూటాల్ ఆమెను గొంతులో 7 సార్లు పొడిచి చంపాడు. ఆమె కోసం ఆమె సోదరి వెదికి, మూడో రోజున ఆమె శవాన్ని మాత్రం కనుగొన్నది.

ఈ హత్య గురించి ఆమె భర్త ఉండే ఫ్లాటుకు వెళ్లి పోలీసులు అతనిని ప్రశ్నిస్తూ ఉండగా, చెలి పోను మోగింది. పోన్‌కాల్‌కు బదులు చెప్పమని పోలీసులు కోరగా పోను తీసి మాట్లాడితే పీలిచిన వాడు, యూటాల్ "నాకప్పగించిన పని పూర్తి అయింది. మిగతా సొమ్ము చెల్లించు" అని అతను మోనియోను అడిగాడు. దానిలో సంగతి బయటపడి, ఇద్దరూ పట్టుబడ్డారు. తమ నేరం అంగీకరించారు.

నర్సాపురంవద్ద చమురు అన్వేషణ కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 29:

నర్సిమ గోదావరిజిల్లా నర్సాపురంవద్ద బంగాళాఖాతంలో చమురు, సహజ వాయువుల అన్వేషణ ఉధృతం, శీఘ్రతరం చేయడానికి కేంద్ర పెట్రోలియం మంత్రి తనకు వ్యక్తిగతంగా హామీ ఇచ్చినట్లు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సోమవారం శాసనసభలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయం తర్వాత 329 వ నిబంధన క్రింద శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఈ విషయం లేవనెత్తగా సముద్రగర్భంలోను, సముద్రతీరంలోను, చమురు, సహజవాయువుల సంస్థ డ్రిల్లింగ్ కొనసాగించేట్లు చూస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

కృష్ణా, గోదావరి నదుల జేసిన్‌లో ఈ సంస్థ (ఒ.ఎన్.జి.సి.) చమురుకోసం గవేషణ జరుపుతున్నదని, బొంబాయిలోని ఈ కార్యాలయాన్ని వికేంద్రీకరించాలని సూచించామని, ఆయన తెలియజేశారు. నర్సాపురంలో ఈ సంస్థ ప్రాంతీయ కార్యాలయం స్థాపించడానికి అన్ని హంగులు కల్పిస్తామని వారికి చెప్పామని ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రయత్న లాహిత్యంవల్ల ఒ.ఎన్.జి.సి. ప్రాంతీయ కార్యాలయం మన రాష్ట్రంలోకాకుండా, మద్రాసులో స్థాపించబోతున్నారని శ్రీయుతులు శ్రీనివాసులురెడ్డి (ఇం.కాం.), పూలసుబ్బయ్య (కమ్యూనిస్టు) ఎం. వోంకారి (మార్క్సిస్టు)విమర్శించారు.

జైనుల ఊరేగింపుపై లాఠీఛార్జీ

పూనే, సెప్టెంబరు 29:

ఇక్కడి జైనులు జరిపిన ప్రచండమైన పూరేగింపుపై పోలీసులు లాఠీ ఛార్జీ జరిపారు. వీరు దవుర్జన్యానికి పూనుకోగా లాఠీ ఛార్జీ జరిపినట్లు పోలీసులు వెవుతున్నారు.

రాజస్థాన్‌లో ఒక జైనమునిపైన, ఆయన శిష్యులు ఐదుగురిపైన దాడి జరిపినందుకు నిరసనగా ప్రచండమైన ఈపూరేగింపు. ఇందులో స్త్రీలు, పిల్లలుకూడా పాల్గొన్నారు. వీరంతా మూతులకు తలలకు కుడ్డలు కట్టుకున్నారు.

కతెక్టరుకు మహజరు ఇవ్వడానికి వీరు వచ్చారని ఆయన లేకపోయేసరికి దవుర్జన్యానికి దిగారని పోలీసులు చెప్పారు.

గ్రామీణ కార్మికులకు సదుపాయాలు

వారణాశి, సెప్టెంబరు 29:

గ్రామీణ కార్మికుల అభ్యున్నతికోసం వారికి తగిన ఉపాధి కల్పించడం కోసంకేంద్ర ప్రభుత్వం 300 కోట్లు కేటాయించినట్లు కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య తెలిపారు. గ్రామీణ కార్మికులకు వేతనాలు, గ్రాట్యుయిటీ, ప్రావిడెంట్‌ఫండ్ వంటివి వచ్చేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

తిరుపతి, సెప్టెంబరు 29:

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ పహాడియా సతీసమేతంగా తిరుమల వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని అర్చించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు: నెలలో నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29:

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల విషయమై నెల లోపల్లో ప్రభుత్వం ఒక నిర్ణయం చేయగలదని కార్మికశాఖా మంత్రి శ్రీ జి. వెంకటస్వామి తెలియజేశారు.

శాసనమండలిలో సోమవారంనాడు శ్రీ బి. వెంకట నరసయ్య అడిగిన ప్రశ్నకుమంత్రి సమాధానమిస్తూ, కార్మికశాఖ కమిషనర్ తమ సిఫార్సులతో బాటు సలహా మండలి ప్రొసీడింగ్‌లను ఈ ఏడాది మార్చి 13 న అందజేశారని, అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని చెప్పారు.

అనుబంధ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ వ్యవసాయశాఖ, తదితరశాఖల సలహాలు తీసుకోవడంలో ఆలస్యమైందనీ, ఈ నెలే దికప్పై నెల రోజుల్లో నిర్ణయం చేయగలమని చెప్పారు.

ఒంగోలుకు మంచినీరు

ఒంగోలు పట్టణానికి మంచినీరు అందజేసేందుకు రు. 2.18 కోట్లు వ్యయం కాగల ఒక సమగ్ర పథకం రూపొందించబడిందని పురపాలక, సమాచారశాఖల మంత్రి శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి వెల్లడించారు.

శ్రీ ఆర్. నారపరెడ్డి ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబులిస్తూ, ఈ ఏడాది ఈ పనికి రు. 15 లక్షలు కల్పించామనీ, పొడిగా పని చేపట్టడం జరిగిందని చెప్పారు.

శ్రీయుతులు కె. సుబ్బారావు, ఎ. శ్యామసుందరరావుల మరో ప్రశ్నకు మంత్రి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి సమాధానమిస్తూ మంచిర్యాల పట్టణంలోను, చుట్టు ప్రక్కల గాలి శుద్ధతను గూర్చి సర్వే జరుపవలసిందిగా జాతీయ పరికరాల ఇంజనీరింగ్ సంస్థను కోరడం జరుగుతుందన్నారు.

మంచిర్యాల సిమెంట్ ఫాక్టరీ, ధూళి నేకరణ పరికరాన్ని ఫాక్టరీలో ఏర్పాటు చేసిందనీ, ఈ పరికరం సామర్థ్యం సుమారు 85 నుండి 90 శాతం వరకు ఉన్నట్టు తెలువబడిందని మంత్రి చెప్పారు. ధూళి తప్పించుకోకుండా అరికట్టేందుకు ఎలక్ట్రోస్టాటిక్ ప్రిసిపిటేటరును ఏర్పాటు చేయవలసిందిగా ఫాక్టరీ యాజమాన్యానికి సలహా ఇవ్వబడిందనీ, అయితే బొగ్గుగనుల వలన మంచిర్యాల పట్టణంలో కాలుష్యం ఏమీ లేదని ఆమె చెప్పారు.

అక్కడ పనిచేసే వారికి ఆరోగ్య బత్తెం ఇప్పిస్తారా అన్న ప్రశ్నకు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి, కార్మికశాఖ దృష్టికి తీసుకు వెళ్ళగలమని మంత్రి హామీఇచ్చారు.

నగరంలో ప్రశాంతత

("ఆంధ్రపత్రికప్రతినిధి")

హైదరాబాద్, సెప్టెంబర్ 29:

నగరంలో సోమవారం పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నదనీ, ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరుగలేదని నగర పోలీస్ కమిషనర్ శ్రీ పి. వి. పవిత్రన్ వెల్లడించారు.

ఆదివారం యాకుత్‌పురాలో జరిగిన అల్లర్లకు సంబంధించి 35 మందిని అరెస్ట్ చేసినట్లు ఆయన చెప్పారు. నిన్న కత్తిపోట్ల సంఘటనకు బాధ్యులైన వారు పరారీలో ఉన్నారనీ, వారికోసం పోలీసులు గాలిస్తున్నారని ఆయన చెప్పారు.

పోలీస్ బందోబస్త్ విస్తృతం చేశామని, కమీషనర్ పత్రికా విలేకరులకు చెప్పారు.

నిన్నటి సంఘటనలకు సంబంధించి ఆరు కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రధానితో ఇరాన్ అధ్యక్షుడి దూత సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:

కువైట్‌లో ఇరాన్ రాయబారి శ్రీ షాన్స్ అర్దాకానీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని సోమవారం సాయంత్రం కలుసుకున్నారు. ఇరాన్ అధ్యక్షుడు శ్రీ అబల్ హసన్ బనీ సదర్ సందేశాన్ని ఆమెకు ఆయన తెలియజేశారు. అంతకు ముందు ఆయన భారత అధికారులను కలుసుకున్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు జియాఉల్‌హక్ దవుత్యాన్ని తాము అంగీకరించేదీలేదని, ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్రపతికి రష్యాలో ఘనస్వాగతం

మాస్కో, సెప్టెంబరు 29:

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి సోమవారం సాయంత్రం ఇక్కడికి వచ్చినప్పుడు ఘనస్వాగతం లభించింది. ఆయన రష్యాలో వారం రోజులు అధికారిక పర్యటన జరుపుతారు.

భారత విమాన బలం ప్రత్యేక విమానం నుండి దిగగానే రాష్ట్రపతికి రష్యా అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి పదవిని స్వీకరించిన అనంతరం శ్రీ సంజీవ రెడ్డి రష్యాకు రావడం ఇదే ప్రథమం. అమెరికా మాత్రం 1977 జూలైలో చికిత్స కోసం వెళ్ళారు.

రాష్ట్రపతితో పాటు ఆయన భార్య శ్రీమతి నాగరత్నమ్మ, పెట్రోలియం మంత్రి, శ్రీ వీరేంద్ర పాటిల్‌కూడా ఇక్కడికి వచ్చారు.

భారత రాష్ట్రపతి రష్యా సందర్శించి దశాబ్దం దాటింది. శ్రీ సంజీవ రెడ్డి పర్యటన ద్వైపాక్షిక సంబంధాలపట్ల ఉభయ దేశాలూ చూపిస్తున్న శ్రద్ధకు తార్కాణమని, ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

రాష్ట్రపతి శ్రీ సంజీవ రెడ్డి ఇక్కడి నుండి బల్గేరియా వెళతారు. 1970 సెప్టెంబర్‌లో అప్పటి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి బల్గేరియాను సందర్శించారు. ఆ తరువాత ఆ దేశంలో కూడా రాష్ట్రపతి పర్యటన జరుగలేదు.

శ్రీ సంజీవ రెడ్డి మంగళవారం నాడు శ్రీ బ్రెజ్నేవ్‌తో చర్చలు జరుపుతారు. ప్రపంచ రాజకీయ పరిస్థితి గురించి ఉభయ దేశాల సంబంధాల గురించి వీరు చర్చిస్తారు. ఈ సంవత్సరం శీతాకాలంలో వెళతారు.

ప్రతిపక్షాలపై హక్కులతీర్మానం: ఉపసభాపతి తిరస్కృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29:

ప్రతిపక్ష సభ్యులపై పాలకపక్షంసభ్యులు తీసుకువచ్చిన హక్కుల తీర్మానాన్ని త్రోసివేస్తూ, ఉప సభాపతి శ్రీ కె. ప్రభాకర రెడ్డి సోమవారం సాయంత్రం శాసనసభలో తీర్పు యిచ్చారు.

అధికార పక్ష సభ్యులను శాసనసభలోకి ప్రవేశించకుండా, ప్రతిపక్ష సభ్యులుచేసిన సంఘటనలు దురదృష్టకరమైనవని శ్రీ ప్రభాకరరెడ్డి అభివర్ణించారు. అయితే, లోక్‌సభ, రాష్ట్రశాసనసభల్లో బైటాయింపులు జరగడం పరిపాటిగా వస్తున్నాయని ఆయన అన్నారు. సభలో విరసన ప్రదర్శనలు, బైటాయింపులు జరపడం సభ హుందాకు తగనని ఆయన పేర్కొన్నారు.

పాలక పక్షం సభ్యులు విధి నిర్వహించకుండా అటకాయించడం లేదా సభ పట్ల అమర్యాద ప్రదర్శించడం తమ అభిమతం కాదని, ప్రతిపక్షాల నాయకులు చేసిన ప్రకటనలను తాము పరిశీలించిన పిదప, మాట్లాడతామని ఆయన తెలిపారు.

తమను శాసనసభలో ప్రవేశించకుండా ప్రతిపక్ష సభ్యులు ఈ నెల 24 వ తేదీన అటకాయించినందుకు, కాంగ్రెస్ (ఐ) సభ్యులు శ్రీయుతులు ఎస్. ఆల్వార్‌దాస్, ఎం. శ్రీనివాసరావు, నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించిన విషయం చదువరులకు విదితమే.

అయిదుగురు ప్రతిపక్ష నాయకులు హక్కుల తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, ప్రజాస్వామ్య విలువను కాపాడాలనే తమ ఉద్దేశమని, అధిక ధరలు, నిత్యావసర వస్తువుల కొరతతో ప్రజలు సడుతున్న యిబ్బందులను ప్రభుత్వ దృష్టికి తేవడానికే తాము బంద్, పికెటింగ్ చేయవలసి వచ్చిందని సభలో వివరించారు.

ఉప సభాపతి తమ తీర్పులో, భవిష్యత్తులో బంద్‌ల ప్రభావం శాసనసభపై పడరాదని మాట్లాడారు.

ప్రధానితో ఇరాన్ అధ్యక్షుడి దూత సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:

కువైట్‌లో ఇరాన్ రాయబారి శ్రీ షాన్స్ అర్దాకానీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని సోమవారం సాయంత్రం కలుసుకున్నారు. ఇరాన్ అధ్యక్షుడు శ్రీ అబల్ హసన్ బనీ సదర్ సందేశాన్ని ఆమెకు ఆయన తెలియజేశారు. అంతకు ముందు ఆయన భారత అధికారులను కలుసుకున్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు జియాఉల్‌హక్ దవుత్యాన్ని తాము అంగీకరించేదీలేదని, ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్ర నాయకత్వం ఆంధ్రప్రాంతానికి వెళ్లాలని ఎం. పి. ల సమావేశం డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29:

ఈ పర్యాయం ముఖ్యమంత్రి పదవికి ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారిని ఎంపిక చేయాలని, సోమవారం ఇక్కడ శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ నివాసంలో జరిగిన ఆంధ్ర ప్రాంత పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.

గత 9 ఏళ్లుగా ముగ్గురు ముఖ్యమంత్రులు తెలంగాణాప్రాంతం వారేనని;ముఖ్యంగా డాక్టర్ చెన్నారెడ్డి హయాంలో ఆంధ్ర ప్రాంతానికి అన్యాయం జరిగిందని ఈ సమావేశం అభిప్రాయపడింది. మెజారిటీ ప్రజల ప్రయోజనాలు నిర్లక్ష్యం చేసి, రాష్ట్ర సమగ్రత పరిరక్షించడం ఎలాగనే అభిప్రాయం కూడా వారు వ్యక్తం చేశారు.

సమావేశానంతరం రాజ్యసభ సభ్యుడు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్, లోక్‌సభసభ్యుడు శ్రీ పి. పార్థసారథి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం మార్పు తప్పనిసరిగా జరుగనున్న దృష్ట్యా, ఆంధ్ర ప్రాంత ప్రజల మనోభావాలను తాము ప్రధానమంత్రి దృష్టికి తేదలచినట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర నాయకత్వానికి ఆంధ్ర ప్రాంతం నుండి ప్రధానమంత్రి ఎవరిని ఎంపికచేసినప్పటికీ, తాము అంగీకరిస్తామని శ్రీ ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో వర్తమాన రాజకీయ పరిస్థితి గురించి సమావేశం చర్చించిందని ఆయన తెల్పారు. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఈసారి ముఖ్యమంత్రి పదవి ఆంధ్ర ప్రాంతానికే దక్కాలని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంతంవారి కోర్కె గురించి తాము ప్రధానమంత్రి వద్దకు రాయబారం వెళ్లగలమని ఆయన చెప్పారు.

సమావేశానికి శ్రీయుతులు కె. ఎల్. ఎన్. ప్రసాద్, పి. పార్థసారథి, కె. అప్పలస్వామి, ఎన్. ఆర్. ఎ. ఎన్. అప్పలనాయుడు, ఎన్. పి. వంగల్వరాయ నాయుడు, కె. వోబులరెడ్డి, ఎ. ఎస్. చౌదరి, గౌస్ మొహిద్దీన్, పి. పెంచలయ్య హాజరయ్యారు. సమావేశ



రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి హైదరాబాదులో పి. టి. ఐ. వార్తాసంస్థ భవనానికి శంకుస్థాపన చేశారు. చిత్రంలో గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం, ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి కూడా వున్నారు.

శాశ్వతంగా కరువు నివారణ చర్యలకు ప్రతిపక్షాల డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29:

రాష్ట్రంలో ఒకప్రక్క అతివృష్టి, మరో ప్రక్క అనావృష్టి పరిస్థితులు నెలకొని ఉండడం వల్ల, శాసనమండలిలో పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ, అనావృష్టి సహాయ కార్యక్రమాలను ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికపై చేపట్టాలని సూచించారు.

మండలిలో సోమవారంనాడు రాష్ట్రంలో వర్షాలు, పంటల పరిస్థితిపై చర్చను భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ జాఫూడి యజ్ఞనారాయణ ప్రారంభిస్తూ, చిత్తూరు జిల్లాలో తీవ్ర అనావృష్టి పరిస్థితులు నెలకొని ఉన్నాయనీ, పేదప్రజలు పనులు లేక వలస పోతున్నారనీ, శాశ్వత ప్రాతిపదికపై అనావృష్టి సహాయ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికపై చేపట్టాలని కోరారు.

దేశంలో నాలుగేళ్ళకు ఒక పర్యాయం అనావృష్టి ఏర్పడుతుందని, అందువల్ల రైతులు దెబ్బతింటున్నారనీ, దీనిని అరికట్టేందుకు వైజ్ఞానిక విధానాన్ని రూపొందించవలసిన ఆవశ్యకత ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

భూగర్భంలో ఏటిమట్టం తగ్గిపోతుండడం వల్ల, శ్రీ యజ్ఞనారాయణ ఆందోళన వ్యక్తపరుస్తూ, వాగులు, తదితర నీరు ప్రవహించే ప్రాంతాలలో గుట్టలు ఏర్పాటు చేసి నీటిని నిల్వ ఉంచితే భూగర్భంలో ఏటిమట్టం పెరిగే అవకాశం ఉన్నదని సూచించారు.

ప్రస్తుతం గల చెరువులలోని లోతట్టు భూములను సాగుకు ఇవ్వడం వల్ల కూడా గ్రామాలకు నీరు లభించే అవకాశం తగ్గిపోతోందనీ, కనుక అటువంటి చెరువులను తూతు చేయించి, వాటిలోకి ఏటిని మళ్ళించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. చెరువులు లేని గ్రామాలలో చెరువులు త్రవ్వించాలన్నారు.

ప్రస్తుతంఉన్న భూసార పరీక్షా కేంద్రాలు సరిగా పని చేయడం లేదని ఆయన విమర్శిస్తూ, ఏఏ భూములలో ఏ ఏ పంటలు వెయ్యాలి అనే విషయాన్ని తాలూకాస్థాయిలో నివేదికలు తయారు చేయించాలని ఆయన సూచించారు.

అనావృష్టి ప్రాంతాలలో పశుగ్రాసాన్ని సప్లయి చేసే కేంద్రాలను కూడా నెలకొల్పాలని ఆయన కోరారు.

అతివృష్టి, అనావృష్టి సహాయ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని ఇందిరా కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి ఉమా వెంకటామారెడ్డి సూచించారు.

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి (భా. జ. పా.) రాయలసీమకు కృష్ణా జలాలను ఒక్క చుక్కను కూడా ఇంతవరకు మళ్ళించ లేకపోయారనీ, శ్రీశైలం కుడి కాలువలో ఎంత నీరు లభ్యమవుతుందో ప్రభుత్వం చెప్పలేకపోతోందని విమర్శించారు. తరచుగా కరువుకు గురయ్యే జిల్లాలలో శాశ్వత కరువు నివారణ కార్యక్రమాలు రూపొందించాలన్నారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను నిర్మిస్తూ, కృష్ణా జలాలను రాయలసీమకు తరలించాలన్నారు.

శ్రీ ఎం. బాలకృష్ణమ్మ ప్రసంగిస్తూ, శ్రీకాకుళం జిల్లాలో రైతుల రుణాలను మాఫీ చెయ్యాలనీ, వ్యవసాయానికి కావలసిన ఎరువులు నిత్యావసరాలంటి వాటిని సప్లై చేయాలని కోరారు.

శ్రీ బోయి భీమన్న (ఇం. కాం.) అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు యువశక్తిని వినియోగించుకోవాలన్నారు. సముద్ర జలాలను మంచి నీటిగా మార్చే నాలుగు ప్లాంట్‌లను కోస్తా ప్రాంతంలో నెలకొల్పాలన్నారు.

శ్రీ ఎం. మాధవరావు (లోక్‌దల్) దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 33 ఏళ్లు అయినప్పటికీ రైతులు వర్షాలమీద ఆధారపడడం గర్హించదగిన విషయమన్నారు.

నెల్లూరు, కోవూరు తాలూకాలలో 10 శాతం కూడా వరిసాగైనట్లు కాలేదనీ, మెట్ట తాలూకాలలో అసలేమీ నార్లు వేయలేదనీ, వేసిన నార్లు ఎండిపోయాయనీ, విద్యుత్ సరఫరాలో కోత ఉన్నదని ఇందిరా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

శ్రీ బి. వెంకట నరసయ్య (క) చిత్తూరు జిల్లా పలమనేరు తాలూకానుండి ప్రజలు వలస పోతున్నారనీ, రాయలసీమలో అనావృష్టి సహాయ కార్యక్రమాలు శాశ్వతపద్ధతిపై చేపట్టాలని కోరారు.

శ్రీ ఎ. చక్రపాణి (ఇం. కాం.) గ్రామాలలో వ్యవసాయ బావులను ఎక్కువ చేయాలన్నారు.

శ్రీ పి. భుజంగరావు (ఎస్.డి.ఎస్.) బచావత్ సంఘ తీర్పువల్ల కర్నూలు—కడప కాలువలో 50 శాతం నీరు తగ్గిపోయిందని అంటూ, ఈ కాలువ మరమ్మత్తులు చేయక పోవడాన్ని విమర్శించారు. రాయలసీమకు కృష్ణానదీ జలాలను మళ్లించకపోతే అక్కడి ప్రజలు తిరుగుబాటు చేయగలరని హెచ్చరించారు.

శ్రీ టి. రామచంద్రారెడ్డి (ఇం.కాం.) రాయలసీమకు కృష్ణా జలాలను మళ్ళించడం ఆ ప్రాంతంలో పరిశ్రమలను నెలకొల్పడం, చేస్తే తప్ప అక్కడి ప్రజల స్థితిగతులు మెరుగుపడవని స్పష్టం జేశారు. పరిశ్రమలను జంటనగరాలలోనే గాకుండా వెనుకబడిన ప్రాంతాలలో స్థాపించాలన్నారు. కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలలో కరువు పనులు పర్యవేక్షించేందుకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ వి. శ్యామసుందరరావు రాయలసీమకు నీటిని ఇచ్చే ఆత్రుతలో మిగతా ప్రాంతాలకు అన్యాయం జరక్కుండా చూడాలన్నారు. కృష్ణానదిపై చిన్న చిన్న నీటి పారుదల ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ ఎం. జె. మాణిక్యరావు (పి.డి.ఎఫ్.) కరువు ప్రాంతాల సహాయార్థం ఒక దీర్ఘకాలిక పథకాన్ని తయారు చేయాలనీ, ఆ ప్రాంతాలలో స్థితిగతులను తెలుసుకొని, కొన్ని సూచనలు చేసేందుకు సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీమతి రాజమణిదేవి (ఇం. కాం.) తెలంగాణా ప్రాంతం కూడా బాగా వెనుకబడి ఉన్నదనీ, ఈ ప్రాంతంలో భూములు బీడుపట్టి ఉన్నాయని అన్నారు.

హుజూర్‌నగర్‌లో ఉద్రిక్తత: విద్యార్థి సంఘ ఎన్నికల ఘర్షణ

నల్లగొండ, సెప్టెంబరు 29:

నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో మొన్న రాత్రి ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య ఘర్షణలు జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొని ఉంది. ఉభయపార్టీల కార్యకర్తలకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

విద్యార్థి సంఘం ఎన్నికల విషయంలో సంభవించిన స్వల్ప ఘర్షణ ఉద్రిక్త పరిస్థితికి కారణమైంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చుకొని రావడానికి పోలీసులు మూడు రౌండ్ల గాలిలోకి కాల్పులు సాగించారు.

నల్లగొండ నుండి అదనపు పోలీసు బలాలను హుజూర్‌నగర్‌కు తరలించారు.

గాయపడిన వ్యక్తులను ఆసుపత్రిలో చేర్చారు. గత కొద్ది కాలంగా అడపాదడపా ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య ఘర్షణలు లేగుతూనే ఉన్నాయి.

కొద్దిరోజుల క్రితం ఉభయపార్టీల అగ్రనాయకులు కూర్చుని శాంతియుత పద్ధతిని చేపట్టారని తెలిసింది.

ఒప్పందం జరిగిన వెంటనే తిరిగి ఘర్షణలు జరగడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. [హి.న.]

జాతర మైదానంలో జార శృంగారం!

కరీంనగర్, సెప్టెంబరు 29:

కరీంనగర్ జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయం సూపరింటెండెంటు, దేవస్థానం సిబ్బంది అధ్యక్షుడు అయిన ఒకవ్యక్తి శృంగార లీలలు గోలగా తయారయినట్లు ఆరోపిస్తూ ఆ గ్రామ ప్రజలు జిల్లాకలక్టరుకి,దేవాదాయశాఖ కమిషనరుకి పంపిన వర్తమానం పేర్కొన్నది.

23వ తేదీరాత్రి జాతర గ్రౌండ్సులోని ధర్మశాలలో ఆయన ఒక స్త్రీతో ఉండగా పట్టుబడినట్లు తెలిసింది. పోలీసులు వారిని ఉన్నట్లు ఉండగా అరెస్టు చేసి దేవులు కట్టివేసి రోడ్డు మీద నడిపించుకొని వెళ్ళండగా ప్రజలందరూ విస్మయం ప్రకటించారు.

దేవాలయ సిబ్బంది సంఘం అధ్యక్షుడు అయిఉండి ఇటువంటి అసభ్య ప్రవర్తనకు పూనుకోవడం దేవాలయ పవిత్రతకు కళంకమని ఆయనపై తక్షణం చర్యగైకొనాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి పత్రంలో కోర్కొన్నారు. (హి.న.)

ఉగ్రవాది అరెస్టు

సి. పి. ఎం. ఎల్. ప్రముఖ ఆర్గనైజరు, నక్సలైటు అయిన కాశారపురాజేశం ఈనెల 22న కూనవరం గ్రామంలో పోలీసులకు పట్టుబడ్డారు. రెండు నాటుబాంబులు, నక్సలైటు వాఙ్మయంరాజేశం నుండిపోలీసులు స్వాధీనంచేసుకొని న్యాయనిర్బంధానికి పంపారు.

తంతి తపాలా శాఖలో ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంటల్ సిబ్బందికి కొత్త నడుపాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:

తంతి—తపాలా శాఖలో ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులకు ఇకనుంచి ప్రతి ఏడాది ధరల పెరుగుదలను బట్టి వేతనం నవరిస్తారు. ఇప్పటి వరకూ ఈ ఉద్యోగులు రెండేళ్ళ కొకసారిమాత్రమే ఇలాంటి ప్రయోజనం పొందుతున్నారు.

విజయవాడ ప్రదర్శనకు వెళ్లిన ప్రతిపక్షాల కార్యకర్తలపై లాఠీఛార్జిజరపలేదు:చెన్నా రెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 29:

ప్రతిపక్షాలు ఈనెల 16న విజయవాడలో జరిపిన ప్రదర్శనలో పాల్గొన్నవారిపై రైల్వే స్టేషన్లలో పోలీసులు లాఠీ చార్జీ జరపలేదని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సోమవారం శాసనసభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయం తర్వాత 329 వ నిబంధనకింద ప్రతిపక్ష సభ్యులు ఈ విషయం ప్రస్తావిస్తూ, ప్రదర్శనలపై పోలీసులు దౌర్జన్యం జరపారని ఆరోపించారు.

ప్రదర్శనకు వెళ్లే ప్రతిపక్షాల కార్యకర్తలు రాష్ట్రంలో వివిధచోట్ల టికెట్లు కొనకుండా రైళ్లెక్కడమే కాకుండా, రైళ్లు నిలుపు చేశారని, వీటికి మాటికి గొలుసు లాగుతూ, హాల్టుపైపులు తెంచివేశారని ముఖ్యమంత్రి చెప్పారు. పార్టీల కార్యకర్తలు రైళ్లలో క్రిక్కిరిసి, పెద్ద సంఖ్యలో రైలు పైభాగం ఎక్కి ప్రయాణం చేశారని, వారిని కొన్నిచోట్ల పట్టుకొని మందలించి వదిలిపెట్టారని, కొన్నిచోట్ల కేసులు పెట్టారని ఆయన వివరించారు. టికెట్లు కొన్న వారి నెవరినీ పోలీసులు అడ్డగించలేదని ఆయన అన్నారు.రాజకీయ కక్ష సాధింపుఉద్దేశంతో రైళ్లలో ప్రవేశించి, ప్రదర్శనకు పోయేవారిని టికెట్లు వున్నా లేకపోయినా విచక్షణా రహితంగా పోలీసులు కొట్టారని శ్రీయుతులు ఎం. వోంకార్ (మార్క్సిస్టు), పి. జనార్దన్ రెడ్డి (లోక్‌దల్), పి. హెచ్. రాజేశ్వరరావు (కమ్యూనిస్టు) ఆరోపించారు.

గోదావరిబరాజ్ సెస్సుబిల్లు ప్రతిపాదనకు అసెంబ్లీ అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29:

గోదావరి ఆయకటు దారుల నుంచి తలా రు. 150 ల్యారేజి సెస్సుగా వసూలు చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఇచ్చే బిల్లును ప్రవేశ పెట్టడానికి సోమవారం శాసనసభ అనుమతించింది.

గోదావరిపై 1852 లో నిర్మించిన ధవళేశ్వరం ఆనకట్టకు బదులుగా కొత్త బరాజ నిర్మించడానికి 1967 లో ఆయకట్టుదారుల నుంచి ఎకరాకు రు. 50 బెటర్‌మెంట్‌గా వసూలు చేశారు. అప్పటి బరాజ అంచనా వ్యయం రు. 26 కోట్లు. బెటర్‌మెంటు రుసుం వల్ల రు. 5 కోట్లు వసూలు కాగలదని అంచనా. బరాజ నిర్మాణ వ్యయం ఇప్పటి లెక్కల ప్రకారం రు. 60 కోట్లు ఉండగలదని భావిస్తున్నారు. ఈ హెచ్చు వ్యయానికి తగ్గటు రైతుల నుంచి ఎకరాకు మరో రు. 150 వసూలు చేయడానికి, తద్వారా మరో రు. 10 కోట్లు సమీకరించడానికి బరాజ సెస్సు బిల్లు ప్రవేశపెట్టారు. రైతుల నుంచి ఈ సెస్సు ఐదు వాయిదాలలో వసూలు చేస్తారు. ఈ బరాజ వల్ల ధవళేశ్వరం ఆయకట్టులోని పదిలక్షల ఎకరాల భూమి సేద్యం సౌకర్యాలకు రక్షణ కలుగుతుంది.

ఈ సెస్సు వల్ల రైతులలో ఆందోళన అధిక మవుతుందని, పేద, ధనిక రైతులపై సమ్మ వివక్షణారహితంగా వేయడం వల్ల ఆయకట్టుదారులపై భారం పెరుగుతుందని ఆరోపిస్తూ శ్రీ పి. సుందరయ్య(మార్క్సిస్టు) బిల్లును వ్యతిరేకించారు.

ఈ బిల్లును శ్రీయుతులు రాజేశ్వరరావు (సి. పి. ఐ.) ఎస్. జైపాల్‌రెడ్డి (జనతా), వెంకయ్యనాయుడు (భారతీయ జనతా) వడ్డె శోభనాద్రీశ్వరరావు (లోక్‌దల్) వ్యతిరేకించారు. ప్రతిపక్షాల కోరిక మేరకువోటింగ్ పెట్టగా సభ ప్రతిపక్షాల అభ్యంతరాలను త్రోసిపుచ్చి, బిల్లుప్రవేశపెట్టడానికి అనుమతించింది.

గీతకార్మికులకు సంక్షేమనిధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29:

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గీత కార్మికుల సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తుందని రోడ్డు, భవనాలశాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య సోమవారం శాసనసభలో ముఖ్యమంత్రి తరపున చెప్పారు.

సభలో 329 వ నిబంధనకింద జరిగిన చర్చకు సమాధానమిస్తూ, నిధి ఏర్పాటు ప్రతిపాదనలు అకౌంటెంట్ జనరల్ అంగీకారానికి పంపామని, త్వరలో ఆయన అభిప్రాయం రావచ్చునని మంత్రి తెలిపారు.

గీత కార్మికుల సామూహిక భీమా పథకం ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు, సెప్టెంబర్ 29:

హైదరాబాదు మార్కెట్‌లో నేటి ధరలు ఈ విధంగా ఉన్నాయి.

బియ్యం		
సాంబారు (కొత్తవి) 2వరకం	రు.	220.00
,, (పాతవి) 1వ రకం	రు.	250.00
జొన్నలు		
పచ్చివి	రు.	100.00
తెల్లవి	రు.	155.00
మొక్కజొన్న (లోకల్)	రు.	120.00
రాగులు	రు.	100.00
సజ్జలు	రు.	100.00
శనగలు	రు.	375.00
ఉలవలు	రు.	125.00
పెసలు	రు.	290.00
అముదాలు	రు.	280.00
నువ్వులు (కొత్తవి)	రు.	510.00
మిర్చి మేలురకం	రు.	560.00
పొట్టిరకం	రు.	435.00
వనుపుకొమ్ముల పొట్టిరకం		310.00
పొడుగు రకం	రు.	210.00
ఉల్లిపాయలు	రు.	49.00
ధనియాలు	రు.	840.00
చింతపండు	రు.	850.00
బెల్లం—అనకాపల్లి రకం	రు.	505.00
మెడక్ రకం	రు.	430.00
మీరాలం మండీ		
ఆలుగడ్డలు	రు.	19.00
టమాటోలు	రు.	7.00
బెండకాయలు	రు.	18.00
వంకాయలు	రు.	17.00
పచ్చిమిర్చి	రు.	8.50
సబ్జీ మండీ		
టమోటోలు	రు.	6.50
బెండకాయలు	రు.	17.00
వంకాయలు	రు.	27.00
పచ్చిమిర్చి	రు.	6.50
హిస్సాంగంజ్ (మోండా మార్కెట్)		
ఆలుగడ్డలు	రు.	15.00
టమోటోలు	రు.	9.00
బెండకాయలు	రు.	12.50
వంకాయలు	రు.	14.50
పచ్చిమిర్చి	రు.	8.00
అరటిపళ్ళు పచ్చివి డజ	రు.	15.00
ఆపిల్స్ 100 కి		
రాయల్ డెలిషియస్	రు.	80.00
రాయల్ సిమ్లా	రు.	65.00
రెడ్‌గోల్డన్	రు.	40.00

బొంబాయి, సెప్టెంబరు 29:

బ్రిటిష్‌పౌండు స్టెర్లింగ్‌తో పోల్చినప్పుడు రూపాయి విలువ పెరిగింది. రిజర్వు బాంకు ఈ పెరుగుదలను ప్రకటించింది.

ఇప్పుడు పౌనుకు రు. 18.65 నెల్లిస్తున్నారు. ఇదివరకు రు. 18.55 మాత్రమే అమ్మేవారు.

తెగులు నివారణకై రైతులకు 'జువారి' సలహా

తలుపూరులో "జువారి" అగ్రో కెమికల్స్ కంపెనీ అధ్వర్యంలో కనీస దిగుబడి హామీ పథకం క్రింద ఎంపిక చేసిన 250 ఎకరాల క్షేత్రమును స్వామి, శ్రీ రామనుబ్బారెడ్డి సందర్శించారు. ఈ క్షేత్రంలో "ఆకుముడుత" పురుగును గమనించి వాటి వివారణకు తీసుకోవలసిన చర్యలను వారు రైతులకు వివరించారు.

ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి శ్రీరమణ ప్రసంగిస్తూ ఆకుముడత నివారణకు నందులను వ్యవసాయ వ్యవసాయాధికారులు శ్రీ వెంకటసాయి శాఖ అందజేస్తుందన్నారు.

ఉపాధ్యాయుని సరండర్ ఉత్తర్వు నిలుపుదలకు విజ్ఞప్తి

అనంతపురం జిల్లా శింగనమల సంచాయతి సమితిలో 60 మంది ఉపాధ్యాయులకు లివైజ్డ్ స్కేల్స్‌లో వేతనము నిర్వయించి లోకల్ ఫండ్ నుండి నిధులు విడుదలైననూ చెలించకపోవడంతో అధ్యాపకులు నిరాహారదీక్ష చేపట్టారు.

అనంతపురం రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా పరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరులలో ఉపాధ్యాయ ప్రతినిధులు జరిపారు. కాని ఈ చర్చలు విఫలమయ్యాయి.

శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ పి. భుజగరావు జోక్యం కల్పించుకోవడంతో సమస్య పరిష్కారమయింది. ఏ ఒక్క ఉపాధ్యాయునిపై కక్ష సాధింపు చర్య గైకొనబడదని ఆనాడు ఒడంబడిక జరిగింది.

కాని జిల్లాకలెక్టరు శ్రీ కె. ప్రభాకర్ ఆరే ఉపాధ్యాయుని శింగనమల సమితి నుండి కంబదూరు సమితికి సరండర్‌చేయడంతో పరిస్థితి అడ్డం తిరిగింది.

కలెక్టర్ ఉత్తర్వుపై ఉపాధ్యాయుని సరండర్‌ను నిలుపుదల చేస్తూ పంచాయతీ రాజ్య శాఖమంత్రి 'స్టే' ఆర్డర్ ఇచ్చారు, 'స్టే ఆర్డర్ ఇచ్చి వెంటంజాలైనా కలెక్టరు దానిని అమలు పరచక పోవడంలో శ్రీ ప్రభాకర్ అనేక చిక్కులకులోనూ అయ్యారని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ అనంతపురం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. అంజనేయులు, కార్యదర్శి శ్రీ బి. శేషన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

స్టే ఉత్తర్వును అమలు పరచనందుకు నడిగా పంచాయతీ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఇటీవల జిల్లాపరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు అదేశాలు జారీ చేశారని, కాని ఆ అధికారి దానిని అనుసరించలేదని వారు పేర్కొన్నారు.

శ్రీ ప్రభాకర్ శింగనమల సమితిలోనే పని చేసేందుకు వీలుగా ఉత్తర్వులు జారీ చేయాలని, వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

5 మూటల చక్కెర పట్టివేత

వెనుకొండ తాలూకా కొత్త చెరువు గ్రామంలో అక్రమంగా రవాణా చేయబడుతున్న 5 మూటల చక్కెరను వెనుకొండ తాశీల్దారు శ్రీ మాసుమ్ పీర రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సహాయంతో స్వాధీనం చేసుకున్నారు.

ఆత్మకూరులో ఉచిత దంత చికిత్సా శిబిరం

అనంతపురం లయన్స్ క్లబ్‌వారు ఆత్మకూరులో ఉచిత దంత చికిత్సా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ గవర్నరు శ్రీ గురు బసవరాజు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ బి. గజేంద్రనాయుడు సభకు అధ్యక్షత వహిస్తూ ఈ ఏడాదిలో ద్వితీయ సామాజిక సేవా కార్యక్రమం చేపట్టబడుతుం దన్నారు. దంత వ్యాధిగ్రస్తులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపశమనంగా వుంటుం దన్నారు. సర్పంచ్ శ్రీ వెంకటస్వామిరెడ్డి స్వాగతం చెప్పుతూ గ్రామీణ ప్రాంతాలలో సేవా శిబిరాలను చేపట్టాలని కోరారు. ఈ ప్రాంతాలలో ప్రజలు మంచి చికిత్స పొందేందుకు దోహదం కాగలదన్నారు. తొలుత కార్యదర్శి శ్రీ సి. నరసింహారెడ్డి అహూతులకు స్వాగతం చెప్పారు. సభ్యుడు శ్రీ జి. ఆర్. విశ్వమూర్తి, డా. ఎం. ఆదిశేషయ్య కూడా మాట్లాడారు.

అనంతపురం ప్రభుత్వ హెడ్‌క్వార్టర్స్ దంత వైద్య నిపుణులు డా. సి. రత్నసభారెడ్డి డాక్టర్లు, సిబ్బంది బృందం సహకారంతో ఆ రోజున 150 మంది దంత రోగులకు చికిత్స చేశారు. అస్పత్రి సూపరింటెండెంట్ డా. కనురుద్దీన్, ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. రామిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ రమేశ్ నారాయణ్ వందన సమర్పణ చేశారు.

రఘురామిరెడ్డి విమర్శ

అనంతపురం, కడప, చిత్తూరుజిల్లాలలో దుర్భిక్షానికి గురయిన ప్రాంతాలకు రు. 5.68 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం చేసిందని, కర్నూలు జిల్లాను విస్మరించిందని జిల్లా రైతునమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి అన్నారు. కర్నూలు జిల్లాలో కూడా ఈ జిల్లాలలో సమానంగానే దుర్భిక్షం వాటిల్లిందని ఆయన విలేకరులతో అన్నారు.

కె. సి. కెనాల్ క్రింద గల రెండులేదా మూడు తాలూకాలు మినహా జిల్లాలోని తతిమా జిల్లాలలో దుర్భిక్షం తాండవిస్తున్నదని ఆయన చెప్పారు. రాయలసీమప్రాంతం నుండి కర్నూలు జిల్లాను మినహాయించడం దిగ్భ్రాంతి కలిగించిందన్నారు.

ముఖ్యమంత్రి ఈ విషయంలో జోక్యం కల్పించుకొని దుర్భిక్షప్రాంతాల జాబితాలో కర్నూలు జిల్లాను చేర్చాలని, దుర్భిక్షసహాయ నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

గుత్తిలో స్పిన్ కంపెనీ అధ్వర్యాన రైతుల సమావేశం

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో ఇటీవల 'స్పిన్' ఎరువుల కంపెనీ రైతుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతపురం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. పద్మనాభం సభకు అధ్యక్షత వహించారు. ఆయకట్టు అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎస్. వాసుదేవరెడ్డి, రైతు శిక్షణ కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్లు శ్రీ కె. రోశిరెడ్డి, శ్రీ ఎ. సుబ్రమణ్యం, సహాయ వ్యవసాయాధికారి శ్రీ విజయ్ నవీన వ్యవసాయ పద్ధతులను గురించి ప్రవచించారు. స్పిన్ కంపెనీ తరపున శ్రీ కె. నిరూపాక్షయ్య మాట్లాడారు. శ్రీ ఎస్. రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

అనంతపురంజిల్లా

ఎక్కువ ధర చెల్లించవద్దు

కాఫీ, టీ, టూత్‌పేస్టు, సూనెడబ్బాలు, జేబీ మిల్క్ ఫుడ్, సోపులువంటి పాక్ చేయబడిన సరుకులకు చెల్లించవలసిన కన్నాఎక్కువ ధర చెల్లించవద్దని తూకాలు, కొలతల డిప్యూటీ కంట్రోలర్ శ్రీ డి. శంకరయ్య ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తిచేశారు. పాకేజీ మీద సరుకు బరువు, ధర వుంటుందని, ఆ ధరను స్థానిక పన్నును మాత్రమే చెల్లించాలని, ఎవరైనా ఎక్కువ ధర చెప్పిన సందర్భంలో ఈ క్రిందివారికి ఆ విషయం తెలియపరచమని ఆయన కోరారు. అసిస్టెంట్ కంట్రోలర్ తూనికలు, కొలతలు [జంట నగరాలు] హైదరాబాదు పోస్ 61410.

డిప్యూటీ కంట్రోలర్ తూనికలు, కొలతలు, అశోక్‌నగర్ [హైదరాబాదు ప్రాంతం] హైదరాబాదు— పోను 65158.

కంట్రోలర్— తూనికలు, కొలతలు, గోల్కొండ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, హైదరాబాదు, పోన్లు 63667, 63662.

శ్రీ హషీం జీవిత గ్రంథం

హైదరాబాద్, సెప్టెంబర్ 29:

రాష్ట్ర హోంమంత్రి శ్రీ యం.యం. హషీం జీవితం, ఆయన కృషి వివరించే ఒక గ్రంథాన్ని కార్మికమంత్రి శ్రీ జీ. వెంకటస్వామి ఇక్కడ ఒక సభలో విడుదల చేశారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీఫిరోజ్ అలీ, రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సీతల్‌సింగ్ ఖుక్కర్, పార్లమెంట్ కార్యదర్శి శ్రీ బి. కృష్ణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం.ఆర్. శ్యామ్‌రావ్, పాత్రికేయుడు శ్రీ కేపీఎల్ మీర్జా భూషిణం ప్రసంగిస్తూ ప్రసంగించారు.

శ్రీ ఫికర్, శ్రీ హిజికి ఈ గ్రంథం రచించారు.

రాజధానివార్తలు

నగరంలో శిల్పాల విక్రయం

విద్యార్థులు తయారుచేసిన శిల్ప ఖండాలను బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని దేవాదాయశాఖకమిషనర్ కార్యాలయంలో ప్రదర్శిస్తున్నారు. వీటిని కొనుక్కోదలచినవారు శిల్పకళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించవచ్చును

సాహసవంతులైన బాలలకు అవార్డులు

సాహసవంతులైన బాలబాలికలకు రివిబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఇచ్చే అవార్డులకుగాను దరఖాస్తులను పంపుకోవచ్చునని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు.

4—16 సంవత్సరాల మధ్య బాలబాలికలు ఈ అవార్డులకు అర్హులు. అవార్డులకోసం దరఖాస్తు చేయ దలచుకున వారు అక్టోబరు5వ తేదీ లోపున ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమ మండలి, సోమాజిగూడా, రాజభవన్ రోడ్డు హైదరాబాదు—500482 చిరునామానుండి ఉచితంగా దరఖాస్తు ఫారాలు పొందవచ్చును. నవంబరు 14న అవార్డులను ప్రకటిస్తారు.

ప్రభుత్వ సిబ్బంది సంఘాల సంయుక్త మండలి సమావేశం

ప్రభుత్వ సిబ్బంది సంఘాల సంయుక్త మండలి సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో అక్టోబరు 11న జరుగుతుంది. సంయుక్త మండలి ఇచ్చిన అల్టిమేటం గురించి ఈ సమావేశం చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తుందని కన్వీనర్ శ్రీ జి. రామమూర్తి ఒక ప్రకటనలో తెలియ జేశారు.

సంయుక్తమండలి నిబంధనావళినికూడా ఈ సమావేశంలో సవరిస్తారు. కొత్త సంఘాలను చేర్చుకున్న మీదట ఎన్నికలు జరుగుతాయి.

హోటల్ యజమానుల సంఘం

తెనాలి హోటల్ యజమానుల సంఘం వార్షిక సమావేశం ఇటీవల హోటల్‌ద్వారకాలో జరిగింది. క్రిందివారిని సంఘ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొంది.

శ్రీయుతులు: బి. సీత

సోమశిల ప్రాజెక్టు బీటలపై దర్యాప్తు: ఒత్తిడికి లొంగేదిలేదని స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 29:

సోమశిల ప్రాజెక్టు బీటలు పడటానికి గల కారణం దర్యాప్తులో ప్రభుత్వం ఎటువంటి ఒత్తిడికి లొంగబోదని, ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య పంచాయతీరాజ్ శాఖమంత్రి శ్రీ ఎం. వెంకయ్యనాయుడు సోమవారం ఉదయం శాసనసభలో స్పష్టం చేశారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఇం.కాం.) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, భారత పారిశ్రామికాభివృద్ధి బాంకువారు క్వార్రీలు, ట్యూబుల అవసరాలను నుదింపుచేసి, మంగళగిరి ఫాక్టరీ స్థాపన లాభసాటికాదని తేల్చారని అన్నారు. అయితే రెండవశ్రేణి యంత్ర పరికరాలలో, డంకన్ కంపెనీకి లాభ్యమై ప్రభుత్వం సహాయం అందివ్వడం ద్వారా ఈ ఫాక్టరీ నెలకొల్పాలని యోచిస్తున్నట్లు, ముఖ్యమంత్రి తెల్పారు. సాలుకు 4 లక్షల టైర్లు ఉత్పత్తితో ప్రారంభిస్తే 1600 మందికి ఉపాధి లభించగలదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో కేంద్రం, రాష్ట్రానికి అన్యాయం చేసేటు లకు సమాధానమిస్తూ శ్రీ బాగారెడ్డి తెల్పారు.

శ్రీయుతులు ఎం. సోంకార్, కె. సత్యనారాయణ, ఎన్. రామనరెడ్డి, శ్రీమతి ఎం. స్వరాజ్యం (సి.పి.ఎం.) శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (బి.జె.పి.) అడిగిన ప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ, సాంకేతిక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వారి నివేదిక అందవలసివుందని అన్నారు.

సోమశిల ప్రాజెక్టు నిర్మాణంలో లోపం జరుగొన్నచోట పని నిలుపుదల చేయబడిందని మంత్రి ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

నిర్మాణానికి సిమెంట్‌లో 15 శాతం బొగ్గు కలిపారని, ఇందులో పెద్ద కంట్రాక్టర్లు వున్నారని, సి.పి.ఎం. నాయకుడు శ్రీ సుందరయ్య తెల్పారు.

నూరేళ్ల ఆయుర్దాయం వుండేట్లు ప్రాజెక్టులు నిర్మించవలసివుందని, కాగా సోమశిల బీటలు గురించి ప్రముఖ ఇంజనీరు, దేశభక్తుడు అయిన డాక్టర్ కె. ఎల్. రావుగారిచే దర్యాప్తు చేయించాలని లోక్‌దల్ సభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి, మార్క్సిస్టు సభ్యుడు శ్రీ వీరటాల సత్యనారాయణ సూచించారు.

ఈ దశలో డాక్టర్ రావుగారిని ప్రవేశపెట్టడం ఉచితంకాదని, నిపుణుల సంఘం ఎట్టి ఒత్తిడులకు లొంగదని, వారు యిచ్చే నిర్ణయాలను ప్రభుత్వం అమలు చేస్తుందని శ్రీ బాగారెడ్డి సభకు హామీ ఇచ్చారు.

అంధులకు టైప్‌రైటర్లు

ఈ చిత్రంలో కనిపిస్తున్నది. ఒక పాఠశాల తరగతి బ్లాక్‌బోర్డు లుండవు. పెన్నులు పెన్సిళ్ళు అక్కర్లేదు ఈ విద్యార్థులందరూ అంధులే వీరికి ప్రత్యేకంగా టైప్‌రైటర్ల నుపయోగించి శిక్షణ నిస్తారు. కేవలం టైప్‌మిషిన్లే కాక తమ వర్కుషాపులో తయారుచేసిన ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా వుపయోగిస్తారు. జర్మను భాషలో బాటు వీరికి లెక్కలు, లాటిన్ సంగీతం మొదలగునవి కూడా నేర్పుతారు. ఈవిద్యా కేంద్రంతోపాటు బ్రెయిలి సాహిత్యాన్ని ముద్రించే ఒక ముద్రణాలయాన్ని కూడా వీరు నిర్వహిస్తున్నారు. ఇది పశ్చిమజర్మనీలో అంధులకోసం నిర్వహిస్తున్న ఒకేఒక సీనియర్ స్కూలు. (గ్లోబల్)

టి. వి. సినీమాలు; మినీ థియేటర్లు

హైదరాబాదు, సెప్టెంబరు29:
దూరదర్శన్ పుణ్యమా అని ఇంటి నగరాలలో చాలా ఇళ్ళు మినీ థియేటర్లుగా మారిపోయాయని ఒక పర్యేలో వెల్లడయింది.

దూరదర్శన్‌లో శని, ఆదివారాలలో హిందీ, తెలుగు సినిమాలు ప్రదర్శిస్తారు. దూరదర్శన్ ఉన్న వాళ్ళు ఈ సినిమాలు చూడడానికి తమ ఇళ్లకు వచ్చే ఇరుగుపొరుగు వారి దగ్గర నుంచి సావలా నుంచి, ముప్పావలా వరకు వసూలు చేసి, ఈ రూపేణా నెలకు వంద రూపాయలు సంపాదిస్తున్నట్లు తెలిసింది.

ఈ ఎథమైన వసూళ్ళు 30 శాతం ఇళ్లల్లో జరుగుతుంది. ఐంట నగరాలలో సుమారు 3800 దూరదర్శన్‌లు ఉన్నాయి.

టికెట్లు జారీ చేసే పద్ధతి ఇంకా ప్రారంభం కానప్పటికీ, డబ్బుల వసూళ్లలో హెచ్చు తగ్గులేవీ లేవు. అందరికీ చాలా గిట్టి!

ఇది కూడా ఒక రకం స్వయం ఉపాధి పథకమే! ఈ విషయంపై ఒక పెద్దమనిషి చమత్కరించారు. [హి.న.]

మంగళగిరి టైర్ ఫాక్టరీ నిర్మాణం: ప్రభుత్వం పట్టుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 29:

గుంటూరుజిల్లా మంగళగిరిలో టైర్ ఫాక్టరీ నిర్మించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలగా వుందని, ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి సోమవారం ఉదయం శాసనసభలో స్పష్టం చేశారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఇం.కాం.) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ, భారత పారిశ్రామికాభివృద్ధి బాంకువారు టైర్లు, ట్యూబుల అవసరాలను నుదింపుచేసి, మంగళగిరి ఫాక్టరీ స్థాపన లాభసాటికాదని తేల్చారని అన్నారు. అయితే రెండవశ్రేణి యంత్ర పరికరాలలో, డంకన్ కంపెనీకి లాభ్యమై ప్రభుత్వం సహాయం అందివ్వడం ద్వారా ఈ ఫాక్టరీ నెలకొల్పాలని యోచిస్తున్నట్లు, ముఖ్యమంత్రి తెల్పారు. సాలుకు 4 లక్షల టైర్లు ఉత్పత్తితో ప్రారంభిస్తే 1600 మందికి ఉపాధి లభించగలదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో కేంద్రం, రాష్ట్రానికి అన్యాయం చేసేటు కుట్ర జరుగుతోందని శ్రీ పాండురంగ వెంకట్రూపు ఆరోపించారు.

మార్కెట్ అవసరాలు, గిరాకీనిబట్టి పారిశ్రామికాభివృద్ధి బాంకు నుదింపు చేస్తుందని, కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేయదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకోర్కెను దృష్టిలో పెట్టుకొని, వ్యయవేట్ సంస్థకు సహాయం చేయడం ద్వారా ఈ ఫాక్టరీ నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నదని డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు.

ముగ్గురు ముఖ్యమంత్రులు కాలంలోకూడా ఫాక్టరీ కార్యరూపం దాల్చలేదని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు.

1976 లో ఫాక్టరీ స్థాపనకు లైసెన్సు మంజూరు చేయబడిందని, దర్యాప్త తామ, జనతా ప్రభుత్వ హయాంలో అప్పటి కేంద్ర ఆర్థికమంత్రి ప్రభుత్వులతో చర్చలు చేశారని, 1979 సెప్టెంబర్‌లో భారత పారిశ్రామికాభివృద్ధి బాంకు నివేదిక నప్పించిందని ముఖ్యమంత్రి వివరించారు.

గుత్తస్వామ్య సంస్థలు ప్రభావంవల్ల, ప్రత్యేకంగా ఫాక్టరీల నిర్మాణానికి అవరోధం ఏర్పడుతున్నదని శ్రీ కె. గోవిందరావు (కమ్యూ) అన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారం, నాగార్జున ఎరువుల నిర్మాగారంవంటి వాటి విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని శ్రీ పాండురంగ వెంకట్రూపు అన్నారు.

(శ్రీ కె. సత్యనారాయణ, శ్రీమతి ఎం. స్వరాజ్యం, శ్రీ ఎం. సోంకార్ (సి.పి.ఎం) అడిగిన మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ టైర్ల ఫాక్టరీకింద 151—57 ఎకరాల భూమి కంపెనీ స్వాధీనం చేయబడిందని అన్నారు. ఇది మంగళగిరి గ్రామంలో వుంది. అందులో 49 వ సర్వే నెంబరుకింద గల 87.87 ఎకరాల భూమి సాలువరి కాలుకింద లోరి ఆక్రమణదారులు సేద్యం చేసుకుంటున్నారని డాక్టర్ చెన్నారెడ్డి తెల్పారు. 39 వ సర్వే నెంబరు కిందగల 63.7 ఎకరాలు ఫాక్టరీ ఆధీనంలోనే వుందని ముఖ్యమంత్రి వివరించారు.

వక్రవ్యాఖ్యానం: ప్రధానిపై మెురార్జీదేశాయ్ ఆరోపణ

మద్రాసు, సెప్టెంబరు 29:
జనతా పాలనలో కనిపించిన సత్ఫలితాలకు వక్రవ్యాఖ్యానం చేస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని శ్రీ మొరార్జీదేశాయ్ విమర్శించారు.

జనతా పాలన కొనసాగిన 27 నెలల్లోనూ ధరలు నిలకడగా ఉన్నాయని, ఆహారధాన్యాలకు కొరతలేదని, శాంతిభద్రతల పరిస్థితి ఎంతో బాగుందని, అలాంటి దానిని శ్రీమతి గాంధి కావాలని మభ్యపరచి ప్రజలలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ప్రదేశంలో అన్నారు.

శ్రీమతి గాంధి ప్రభుత్వం జరిపిన ఆర్థిక పరిస్థితి సర్వేవల్లనే ఆమె బండారం బయటపడిందని ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు. జనతా పాలనలో ధరలు నిలకడగా ఉన్నాయని, పారిశ్రామికోత్పత్తి 6 శాతం దాటిందని ఆ సర్వే వెల్లడించిందని ఆయన అన్నారు.

ఇక ఇప్పటి గాంధిశ్రీదలల పరిస్థితి ఏమీ బాగా లేదని, రోజూ వామపక్షాలగా వార్తలే ఎక్కువగా వినిపిస్తున్నాయని, పోలీసు అత్యాచారాల గురించి అనేక వార్తలు వస్తున్నాయని ఆయన అన్నారు. జనతా పాలనలో జరిగిన ఇలాంటి చెడురు మచురు సంఘటనలను రాజకీయ ప్రయోజనాలకై వాడుకున్న శ్రీమతి గాంధి, ఇప్పుడు ప్రజల ముందుకు వచ్చి వాటిని గురించి మాట్లాడటమే లేదన్నారు.

ఇదంతా చూచాక ప్రజలే అర్థం చేసుకుంటున్నారు జనతా పాలనకు, ఇం. కాం. పాలనకు గల వ్యత్యాసాన్ని. జనతా పాలనలో కిలో రు. 7 అమ్మిన వంటనూనె ఇప్పుడు దానికి రు. 14కు పెరిగింది. కిలో రు. 2.50కి దొరికే చక్కెర ఇప్పుడు రు. 18 పెడితే గాని దొరకడం లేదు అని ఆయన వివరించారు. దేశంలోని ఏదేశ మారకం నిల్వలను దుబారాగా ఖర్చు చేస్తోందని జనతాపార్టీని నిందించిన శ్రీమతి గాంధి, ఇప్పుడు కన్నా జనతా పాలనలో ఉన్న ఏదేశ మారకం నిల్వలు రెట్టింపుకు పైనే ఉన్నాయన్న విషయాన్ని "కావాలని" శ్రీమతి గాంధి ఎందుకు దాచ్చున్నారని ప్రశ్నించారు.

బంగారం నిల్వలు తగ్గిపోయాయనే ఆరోపణ కూడా నిజం కాదని, ఇప్పటి కంటే జనతా పాలనలోనే రిజర్వు బాంకులో బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్నాయని శ్రీ దేశాయ్ అన్నారు. దేశంలో ఇప్పుడు పుకార్లు ఎక్కువగా వ్యాపిస్తున్నాయని, వాటిని నమ్మే ముందు ప్రజలు వాటిలోని నిజమెంతో తేల్చుకోవాలని ఆయన కోరారు.

కామరాజ స్మారక చిహ్నాన్ని దేశానికి అంకితం చేసే ఉత్సవానికి ప్రధాని శ్రీమతి గాంధి పోబోరు కావాలుసుకోడంలోని అవుచిత్యాన్ని శ్రీ దేశాయ్ ప్రశ్నించారు.

ఇం. కాం. పాలనలోనే ఆ స్మారక చిహ్నంపై నున్న చిహ్నాను తొలగించారని, ఆ స్మారక చిహ్నాన్ని కొంత ధ్వంసం చేసింది కూడా కొందరు ఇం. కాం. కార్యకర్తలేనని ఆయన అన్నారు. 1977లో జనతా పార్టీ అధికారంలోకి రాకపోయినట్లయితే అది అలాగే ఉండిపోయేదని, కాని జనతా ప్రభుత్వం మళ్లీ దాన్ని పునరుద్ధరించిందని ఆయన అన్నారు. శ్రీమతి గాంధి రాక శ్రీ పి. రామచంద్రన్‌ను, ఆయన అనుచరులను పార్టీలో చేర్చుకోవటమే మా తప్పేనని ఆయన అన్నారు.

పొగాకు వాణిజ్యసంస్థ ఏర్పాటుకు ప్రతిపాదన: మంత్రి వెలడి

("ఆంధ్రపత్రికనివిధి")
హైదరాబాద్, సెప్టెంబర్ 29:

దళారీల వల్ల రైతులు నష్టపోకుండ, పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించడానికి, రాష్ట్రంలో పొగాకు వాణిజ్య సంస్థ ఒకటి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎడ్మపాటి వెంకటరావు శాసనసభలో సోమవారం తెల్పించారు.

ఆ సంస్థకు అవసరమైన 20 కోట్ల మూలధనం సమకూర్చవలసిందిగా కేంద్రాన్ని కోరుతున్నామని సభలో రైతుల సమస్యలపై అధిక భారంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి చెప్పారు. ఎన్. టి.రామారావు ఈ సంస్థ ఆదనంగా రైతులు నుండి పొగాకు కొనుగోలు చేస్తుంది.

ఉభయ గోదావరి జిల్లాలలో పంట కన్న పొరి ముందుగా వెలి కొచ్చిందని, నుద్దతు ధర లేనందున అతిస్వల్ప రేట్లకు రైతులు ధాన్యం విక్రయిస్తున్నారని, ఆయన తెలిపారు. పదేపదే కోరినప్పటికీ ధాన్యంపై కేంద్రం సుద్దతు ధర ప్రకటించడం లేదని మంత్రి విచారం వెలిబుచ్చారు.

రాష్ట్రంపై కరువులు, వరదలు ఒకదానిపై ఒకటిగా దాడి చేసినప్పటికీ, గత రెండేళ్లుగా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 91 లక్షల టన్నుల నుంచి తగ్గలేదని, ప్రభుత్వ వ్యవసాయ పథకాలు పటిష్టంగా ఉండడమే దానికి కారణమని ఆయన అన్నారు.

బీరు సంబరంలో బాంబు ప్రేలి 12 మంది మృతి

మ్యూనిక్, (పశ్చిమజర్మనీ) సెప్టెంబర్29:
మ్యూనిక్ పట్టణంలో ప్రతిఏటాజరిగే "బీరు ఉత్సవం" ఈఏడాది విషాదకరంగా ముగిసింది. గత70 ఏళ్ళుగా ఈ ఉత్సవం జరుగుతున్నది.

ఉత్సవం జరిగే ఆవరణ ప్రవేశ ద్వారం నెలపల చెత్తబుట్టలో వుంచిన ఒక బాంబు పేలి 12మంది మరణించారని, 140 మంది గాయపడ్డారని పోలీసులు చెప్పారు. ఈ బాంబు ఎవరు వుంచారో తెలియదు. పేలుడు సంభవించిన సమయంలో ఉత్సవంలో పాల్గొన్న రెండు లక్షల ప్రజలు ఇళ్లకు తిరిగి వెళ్లిపోయారు.

మత్స్య క్షేత్రాల ఏర్పాటుకు సాగరజలప్రాంతాలకౌలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 29:

మత్స్య క్షేత్రాల ఏర్పాటుకు సముద్ర జల ప్రాంతాలు ఎంతవరకు కౌలుకు ఇవ్వవచ్చునని విషయమై సర్వే జరుగుతోందని మత్స్య శాఖామంత్రి శ్రీ ఎ. వీరప్ప శాసనమండలిలో సోమవారం తెలియజేశారు.

శ్రీయుతులు కె. ఎల్. మహేంద్ర, డి. శివరామరాజు లడిగిన ప్రశ్నలపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ, జాలర్లకు, స్వయం ఉపాధి పథకం క్రింద, సాంకేతిక సదిజ్ఞానం, ఆర్థిక స్థోమత గలవారికి మూడు వర్గాలుగా సముద్ర ప్రాంతాలను కౌలుకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

ఈ పథకం క్రింద ఇంతవరకు ఎవ్వరికీ భూములను ఇవ్వడం జరుగలేదని మంత్రి స్పష్టం చేశారు.

ఏవి వర్గానికి ఎంతెంత భూములు ఇవ్వాలనే విషయాన్ని సర్వే జరిపేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు, మత్స్య పరిశ్రమాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు, మత్స్యశాఖ డైరెక్టర్‌తో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ వీరప్ప తెలిపారు.

మొదటి, రెండు వర్గాల వారినిసంతృప్తిపరచిన పిదపనే మూడవ వర్గానికి భూములను ఇవ్వడం జరుగుతుందని మంత్రి సోనా ఇవ్వారు.

కొళ్లేరును పెద్ద పెద్ద వారు ఘక్తం చేసుకొందామను గొంటున్నారనీ, అందువల్ల అక్కడి జాలరు ఆందోళన చెందుతున్నారని శ్రీ శివరామరాజు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.

ఆ విషయాన్ని సభ్యుడు తన దృష్టికి తీసుకు వస్తే కొళ్లేరు జాలర్లకు న్యాయం జరిగేలా చూస్తానన్నని మంత్రి చెప్పారు.

శ్రీకాకుళం వరదల్లో మృతుల సంఖ్య 85

("ఆంధ్రపత్రికప్రతినిధి")
హైదరాబాద్, సెప్టెంబర్ 29:

శ్రీకాకుళం జిల్లాలో ఇటీవలి వంశధార వరదల వల్ల మొత్తం 85 మంది చనిపోయారని, 13 మంది జాడ తెలియటంలేదని అప్పుడే అందిన సమాచారాన్ని రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి సోమవారం శాసన సభలో ప్రకటించారు.

వరదల వల్ల వలు ప్రభుత్వ ఆస్తులకు, వృత్తుల వారికి, నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు చేపడుతున్నదని ఆయన చెప్పారు.

లోక్‌దళ్‌కు వెంకటేశ్వరశర్మ రాజీనామా

హైదరాబాద్, సెప్టెంబర్ 29:

శాసన సభ సభ్యుడు శ్రీ బి. వెంకటేశ్వర శర్మ లోక్‌దళ్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ (ఐ) లో చేరినట్లు ఉప సభాపతి శ్రీ కె. ప్రభాకర రెడ్డి సోమవారం శాసన సభలో ప్రకటించారు. మొత్తం 295 మంది సభ్యులు గల శాసన సభలో దీనితో కాంగ్రెస్ (ఐ) సంఖ్య 255కు పెరిగింది. తర్వాతి స్థానం పక్షం మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీకి 8 సీట్లు వున్నాయి. లోక్‌దళ్‌కు 7 సీట్లు, సి. పి. ఐ.కి 6 సీట్లు, జనతాకు 4 సీట్లు, భారతీయ జనతాకు 3 సీట్లు, కాంగ్రెస్ (అర్స్‌కు) 3 సీట్లు వున్నాయి. బదుగురు ఇండిపెండెంట్లు.

నభలు-సమావేశాలు

హోటల్ సరోవర్‌లో రాత్రి 7.30కి. సిల్మ్ కవున్సిలు అధ్యక్షులు శ్రీ డి. వి. ఎస్. రాజును హైదరాబాద్ సేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్సు అధ్వర్యంలో అభినందన సభ.

★ ★ ★

విద్యానగర్ బస్సు స్టాపు వద్ద సాయంకాలం 5 గంటలకు "విద్యా ట్యూటోరియల్సు ప్రారంభోత్సవం. డా. ఎం. విద్యాసాగర్ శర్మ ముఖ్య అతిథి.

★ ★ ★

చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ హాలులో సాయంకాలం 6—30కి. థియోటర్ నేస్ సొసైటీయం వారి అధ్వర్యంలో 'అతడు, ఆమె, వాడు' వాటికా రచయిత జీడిగుంట రామచంద్రమూర్తి, దర్శకత్వం శ్రీ కె. హరిమూర్తి మంకితాటిక రామరాజ్యం రచయిత శ్రీకవి గోవిందరాజు, దర్శకత్వం శ్రీ డి. తేజుబాబు, శ్రీనూటూరి వెంకట సుబ్బారావు సమ్మానం.

పా. 6గం. లకు హైదరాబాద్ వై. ఎం. సి. ఏ. హాలులో సుధా సాంస్కృతిక సమితి వారి 5వ కార్యక్రమం డా. సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన మహాకవులు రాష్ట్ర సాహిత్య సంస్థలో శాఖ అధ్యాయిజరీ బోర్డు మెంబర్స్ శ్రీమతి దుర్గా దక్షిణామూర్తి, శ్రీ లిల్లా రామదాసు, శ్రీ కె. వి. భాస్కర్ రావు ఉపన్యసిస్తారు.

రాయలసీమకు కృష్ణాజలాల మళ్లింపు: జనార్దనరెడ్డి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 29:

కరువు నివారణకు సహాయ చర్యలు తీసుకునేందుకు కొత్త నిబంధనావళిని రూపొందించేందుకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించినట్లు రెవిన్యూశాఖ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి వెల్లడించారు.

శాసనమండలిలో సోమవారంనాడు రాష్ట్రములో వర్షాలు, పంటల పరిస్థితిపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ, భూవినియోగ కమీషనర్, ఆర్థిక, వ్యవసాయశాఖల ఉన్నతాధికారులతో సంఘాన్ని నియమించామనీ, సంఘం నివేదిక నెలరోజుల్లోగా ప్రభుత్వానికి అందగలదని భావిస్తున్నామని చెప్పారు.

కృష్ణానది జలాలను రాయలసీమ ప్రాంతానికి మళ్ళించడంలో రెండు అభిప్రాయాలు ప్రభుత్వానికి లేవని శ్రీ జనార్దనరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గానీ, మరే విషయాన్నిగానీ రాజకీయాలలో ముడిపెట్టడం లేదనీ, కృష్ణా జలాలను రాయలసీమకు ఖచ్చితమైన శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర మంత్రి అహ్వానించడం జరిగిందని ఆయన చెప్పారు.

రాయలసీమ జిల్లాలలో కరువు నివారణ సహాయ కార్యక్రమాలకు ఇప్పటివరకు రు. 6.5 కోట్లు ఇచ్చామనీ, అంతేగాక మరో రు. 40 లక్షలు ఇచ్చామని ఆయన చెబుతూ, అవసరమైతే ఇంకా ఖర్చు చేస్తామని మంత్రి చెప్పారు.

వర్షపాతం — 18 శాతానికి తక్కువ ఉన్నప్పుడే కేంద్ర ప్రభుత్వం కరువు ప్రాంతంగా పరిగణిస్తుందనీ, ఆ ప్రకారం చూస్తే ప్రస్తుతం అనంతపురం జిల్లా ఒక్కటే ఈ లెక్కలోకి రాగలదని మంత్రి చెప్పారు. వర్షాభావం వల్ల పంటలు పాడైన పరిస్థితిని కేంద్ర ప్రభుత్వానికి తెలిపి, అప్పుడు కేంద్ర నిపుణుల బృందం వచ్చి పరిస్థితిని అంచనా వేస్తుందని మంత్రి చెప్పారు. అవసరమైతే కేంద్రం నుండి కూడా నిధులను తేగలమన్నారు.

గతంలో అనావృష్టి ఏర్పడినప్పుడు చేసిన విధంగా ఈసారి కూడా కొత్త ధర దుకాణాల మీద నిఘా ఏర్పాటు చేశామనీ, అవసరమైన చోట్ల అదనంగా కొత్త ధర దుకాణాలు ప్రారంభించడమేగాక కూడా ఆయన చెప్పారు.

ఆదేశాలు ఇచ్చామని శ్రీ జనార్దనరెడ్డి తెలియజేశారు.

నెల్లూరు, చిత్తూరు, కడప, మరికొన్ని జిల్లాలకు తుఫాన్య రుతుపవనాల వల్ల వర్షం పడవలసి ఉన్నదని, కరువు ఏర్పడిన ప్రాంతాలలో తాత్కాలిక పంటల పథకాన్ని వ్యవసాయశాఖ రూపొందిస్తుందని మంత్రి చెప్పారు.

గతంలో దేశంలోని 17 రాష్ట్రాలలో కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రధాన మంత్రి 12 సూత్రాల పథకాన్ని రూపొందించారనీ, అనంతరం కేంద్ర ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకున్నదనీ, అయినప్పటికీ, ఆ కార్యక్రమాలను కూడా చేపట్టడానికి ఈ ప్రభుత్వం వెనుకకు పోదని రెవిన్యూమంత్రి పేర్కొన్నారు.

అనంతపురం జిల్లాలో ఒక్క వ్యవసాయ బావి త్రవ్వడానికి రు. 25 వేలు ఖర్చు అవుతుందని, ఆ బావి ద్వారా 2 ఎకరాలు సాగులోకి వస్తుందని మంత్రి చెబుతూ, ఇంత ఎక్కువ ఖర్చుతో తక్కువ రాబడి కన్నా, హెచ్చు ఆదాయం చేకూర్చేందుకు రైతులు తమ పంటల విధానాన్ని మార్పు చేసుకోవలసిన అవసరం ఉన్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

రాష్ట్రంలో రు. 600 కోట్లతో పరిశ్రమలు నెలకొల్పబడుతున్నాయనీ, వీటిలో కొన్ని పరిశ్రమలు రాయలసీమ ప్రాంతంలో కూడా ఏర్పాటు చేయబడతాయని ఆయన అన్నారు.

రాష్ట్రంలో కొంత ప్రాంతం క్షామానికి గురవుతోందనీ, అయితే దేశంలో తిండి గింజల కొరత లేదనీ, కరువు ప్రాంతాలలో శాశ్వత నివారణ పథకాలను చేపట్టి, ప్రజలకు పనులను కల్పించి, వారికి కొనుగోలు శక్తిని ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి చెప్పారు.

టెస్ట్‌ట్యూబ్ పొగాకు మొక్క

హాంకాంగ్, సెప్టెంబరు 29:
టెస్ట్ ట్యూబులో పొగాకు మొక్కలను మార్పు చైనా శాస్త్రజ్ఞులు విజయవంతంగా సృష్టి చేశారు. నవ చైనా వార్తాసంస్థ ఈ సంగతి తెలియచేసింది.

సిన్‌డాంగ్ రాష్ట్రంలోని పొగాకు పరిశోధనాకేంద్రం శాస్త్రజ్ఞులు కొంత దూరపు సంబంధంగల రెండు పొగాకు మొక్కల ఆకు కణాలనుంచి "పోటో ప్లాస్ట్స్" ను విడదీసి, వాటిని మరో ఏజంటు ద్వారా సంయోగపరిచారు. ఒక నెల రోజులపాటు ఇలా సంయోగపరచబడిన విభజితమై కొన్ని కణములుగా మారిగాయి. వాటినుంచి శాస్త్రజ్ఞులుమొక్కలు సంపాదించారు. ఈవిధంగా పుట్టిన సంకర జాతి మొక్కలు పరిశోధనా కేంద్రం గ్రీన్ హౌస్‌లో 1.5 మీటర్ల ఎత్తున ఏపుగా పెరిగాయి. కొన్ని పుష్పించి, పూలు విత్తనాలుగా పరిణామం చెందాయి కూడా.

బాలుమహేంద్ర అరెస్ట్‌వార్త ఖండన

మద్రాసు, సెప్టెంబరు 29:
సినీ నటి శోభ మరణం కేసు సందర్భంగా ఆమె భర్త బాలా మహేంద్రను అరెస్టు చేసినట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను పోలీసు ఉన్నతాధికారి ఒకరు ఖండించారు.

రాష్ట్ర నేర పరిశోధక విభాగంవారు ఈ కేసు దర్యాప్తు సందర్భంగా బాలు మహేంద్రలో నోరు అడేకమందిని ప్రశ్నిస్తున్నట్లు ఆయన చెప్పారు.

రామచంద్రన్ వర్గం ఇం.కాం.లోవిలీనం

మద్రాసు, సెప్టెంబరు 29:
మాజీ కేంద్ర మంత్రి శ్రీ పి. రామచంద్రన్ నాయకత్వంలోని జనతా పార్టీ ఇందిరా కాంగ్రెస్‌లో విలీనం కానున్నది. ఆ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి సమక్షంలో మంగళవారం సాయంత్రం ఈ కార్యక్రమం జరుగుతుంది.

మూడున్నర లక్షల మంది పుష్కర స్నానాలు

విజయవాడ, సెప్టెంబరు 29:
పట్టణంలోనూ, చుట్టుప్రక్కలఘాట్‌లలోనూ సోమవారంనాడు మూడున్నర లక్షల మందికి పైగా పుష్కర స్నానాలు చేశారు. పకడ్బందీగా ఏర్పాట్లు జరిగిన కారణాన ఎట్టి అవాంచనీయ సంఘటనలుగానీ, ప్రమాదాలుగానీ జరుగ లేదు.

సోమవారంనాడు ఎవర్నీ బరాజుగేట్ల పైపు వెళ్ళనియలేదు. ఆదివారంనాడు అక్కడికి వెళ్లిన ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు.

పుష్కర యాత్రికుల రద్దీని తట్టుకోడానికి సకల ఏర్పాట్లూ చేసినట్లు రైల్వే డివిజనల్ మేనేజర్ శ్రీ అబ్దుల్ బారీ చెప్పారు. గడచిన 3 రోజులుగా 65 వేల మంది రైళ్ళలో వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడి స్టేషన్‌రోడు, గుంటూరు, రేపల్లె, పెనమలూరు మొదలైన స్టేషన్లలోనూ ప్రత్యేకంగా టికెట్ బుకింగ్ ఆఫీసులు తెరిచారు. ప్రయాణికుల కోసం అదనంగా వైద్య సౌకర్యాలను కూడా కల్పించారు.

రాష్ట్రీయ అభివృద్ధి సంఘం నుంచి 35 కోట్ల దాల్చ రుణానికి తాము ప్రయత్నిస్తున్నట్లు కూడా శ్రీ రామకృష్ణయ్య వెల్లడించారు.

వ్యవసాయ ఆర్థిక సహాయం రు. 450 కోట్లు పంపిణీ

బొంబాయి, సెప్టెంబరు 29:
1980—81 సం. లో వ్యవసాయ రెస్క్యూ, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రు.450 కోట్ల మేరకు ఆర్థిక సహాయం పంపిణీ చేస్తుంది.

సంస్థ అధ్యక్షుడు శ్రీ యం. రామకృష్ణయ్య నేడు ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఈ ఏడాది జూన్‌లో అంతమైన సంవత్సరంలో తమ సంస్థ రు. 412 కోట్ల పంపిణీ చేసినట్లు చెప్పారు. 80—81 సంవత్సరంలో చేయదలచుకున్న రు. 450 కోట్ల మొత్తాన్ని పెంచే అవకాశం వున్నదని ఆయన తెలిపారు.

ప్రపంచ బాంకు అనుబంధ సంస్థ అంతర్జాతీయ అభివృద్ధి సంఘం నుంచి 35 కోట్ల డాలర్ల రుణానికి తాము ప్రయత్నిస్తున్నట్లు కూడా శ్రీ రామకృష్ణయ్య వెల్లడించారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు : లవ్ ఇన్ సింగపూర్— కమల్ శోభన, శామ్, చిత్రాణి. కిలాడికృష్ణుడు— రాజేశ్వర్. పున్నమనాగు— శారద. రవుడీ రాముడు కొంటెకృష్ణుడు—నర్తకి.మాయాజాల్ సుభాషిపుడు—జగన్‌సుజాత— స్వాతి.సోదరులు—విజయలక్ష్మి. పిల్లజమీందార్— సుభాష్, మీరా, సత్యం, శ్రీ

గంటల పంచాంగం

1980వ సం. సెప్టెంబరు 30 మంగళవారం
శ్రీ రౌద్ర నామ సం. భాద్రపద బహుళ సప్తమి రా. 9—10, మృగశిర సా 6—43, వర్జ్యం రా. 3—08 ల 4—44 కు.
1980వ సం. అక్టోబర్ 1 బుధవారం బహుళ అష్టమి : 3—38, ఆర్ద్ర సా. 6—48, వర్జ్యం లేదు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకువికి
నరయణము నరవర ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ రౌద్రనామసం. భాద్రపద బహుళ సప్తమి
మంగళవారం

చక్కెర సమస్య

1977 78 లో భారతదేశం సుమారు 65 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చేసింది. 1978 79 లో వాడకం సుమారు 62 లక్షల టన్నులు ఉంది. ఇది కాక 9 లక్షల టన్నులు ఎగుమతి అయినాయి. 1979-80 మొదటి పదినెలలో [అంటే అక్టోబరు 1979 నుంచి జూలయి 1980 దాకా] చక్కెర తయారీ సుమారు 39 లక్షల టన్నులు ఉంది. దీనికి ముందు సంవత్సరం అంకె సుమారు 58 లక్షల టన్నులు. దీనినిపట్టి ఉత్పత్తి ఎంత పడిపోయిందో తెలుసుకోవచ్చు. ఈ కాలంలో వాడకం దాదాపు 44 లక్షల టన్నులు ఉంది. ఎగుమతి సుమారు 2 లక్షల 40 వేల టన్నులు ముందు ఏడాది అంకెలో 51 లక్షల టన్నులు, 7 లక్షల 20 వేల టన్నులు పంచదార వినియోగం అధికం కావటంచేత 1980 జూలయిలో చివరికి విలువలు 13 లక్షల టన్నులు కూడా లేవు. 1979 జూలయి చివరికి నిలువల రమారమి 33 లక్షల టన్నులు ఉండేవి. కొరతలని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వారు చక్కెర దిగుమతి చేసుకుంటున్నారు. ఇంతదాకా 77000 టన్నులు దిగుమతి చేసుకొనటానికి ఏర్పాటులు జరిగాయి. అదనంగా 2 లేక 2 లక్షల 25 వేల టన్నుల దిగుమతికోసం బేరాలు జరుగుతున్నాయిట. సెప్టెంబరు, అక్టోబరులలో ప్రభుత్వం వారు సుమారు 5 లక్షల 40 వేల టన్నులు బజారులోకి విడుదల చేస్తామని అన్నారు. కాని, పంచదార వెల తగ్గకపోగా ఇంకా పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వంవారు చక్కెర మిల్లుల వారిని ధరలు తగ్గించమన్నారు. మిల్లులవారు సరే నన్నారు కాని వారు ఇస్తామన్న 'స్వేచ్ఛావిపణి పంచదార'ని ప్రభుత్వంవారు తీసుకుని అమ్మే ఏర్పాటులు చెయ్యలేదట దీనంతటి పర్యవసానమే నేటి కొరత — అని నిపుణులు కొందరు అంటున్నారు. అన్ని రాష్ట్రాలలోనూ పరిస్థితి బాగా లేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వంవారు తమ బాధ్యతని రాష్ట్ర ప్రభుత్వాలమీదికి తోసి వెయ్యటం సమంజసం కాదని వీరు అంటారు. అక్టోబరు నెలాఖరుకి దేశంలోని కర్మాగారాలవద్ద ఉండే విలువలు 2 లక్షల టన్నులకన్నా ఉండవేమోనని కొందరు అంచనాలు వేస్తున్నారు. అప్పుడు చక్కెర కొరత మరింత తీవ్రస్థాయికి అందుకొనవచ్చు. ప్రభుత్వంవారి విధానాలు నిష్ఫలం అవుతున్నాయనటానికి ఇది మరొక నిదర్శనం మొత్తం మీద దేశం ఎదురుకుంటున్న ఆర్థిక సమస్యల పరిష్కారంకోసం అధికారంలో ఉన్నవారు ఏమిచేస్తున్నారో అర్థం కావటంలేదనే అనిపిస్తుంది.

పోలెండ్ సంక్షోభం

ఇటీవల పోలెండ్ కార్మికులు మౌనం, ఆహార పదార్థాల ధరలు పెరుగుదలకు వ్యతిరేకంగా సమ్మెకు దిగటంతో, సమ్మెల ప్రభంజనం మొదలైంది. సమ్మె అనేక ఫ్యాక్టరీలకు వ్యాపించి, పోలెండ్ ప్రభుత్వాన్ని కుదిరిపివేసింది. ఈ నెల 6న పోలెండ్ కమ్యూనిస్టు పార్టీ అధినేత ఎడ్వర్డ్ గెరిక్ స్థానే సైనిక, భద్రతా వ్యవహారాల అధిపతి స్టానిస్‌లాకనియ పార్టీ నాయకత్వమును స్వీకరించడం జరిగింది.

1970, 1976 సంవత్సరాలలో కూడ ప్రభుత్వం ఆహార పదార్థాల ధరలను పెంచినప్పుడు కార్మికులు సమ్మెలు చేశారు. 1970లో జరిగిన సమ్మె వలన అప్పటి కమ్యూనిస్టు పార్టీ అధినేత వ్లాడిస్లాగోములుల్కా రాజీనామా చేయక తప్పలేదు. ఆనాడు ధరల పెరుగుదలకు వ్యతిరేకార్మికుల వేతనాలు పెంచడానికి ప్రభుత్వం ఆమోదించక తప్పలేదు. అయినా, సైన్యం కార్మికులపై కాల్పులు జరపగా 45 మంది మరణించడమే గాక 1500 మంది గాయపడడం జరిగిన తర్వాతనే 45 రోజులకు కార్మికులు పనిలో ప్రవేశించారు.

మరల 1976లో ప్రభుత్వం ఆహార పదార్థాల ధరలను పెంచడానికి పూనుకున్నప్పుడు వార్సా నగరానికి సమీపాన గలరాడోమ్, ఆర్సెనల్‌వద్ద కార్మికులు సమ్మెకు దిగారు. ప్రభుత్వం వెంటనే కళ్లు తెరచి, కార్మికుల కోర్కెలను ఆమోదించినది. కాని ఆ తర్వాత అనేకమంది కార్మికులను అరెస్టు చేయడం, ఉద్యోగం నుంచి తొలగించే చర్యలు చేపట్టింది.

ప్రస్తుత సమ్మెల్లో వాలుగు లక్షలకు పైగా కార్మికులు పాల్గొంటున్నారు. కార్మికుల ముఖ్య కోర్కెలు : 1. వారానికి 65 డాలర్ల వేతనమం పెంచవలె. అధిక పించను కుటుంబ అలవెన్సులు. 2. 1970 డిశంబరులో జరిగిన అణచివేతకు బలైనవారి జ్ఞాపకార్థం చిహ్నమును నిర్మించడం. 3. 1970, 1976 లలో ప్రస్తుత సమ్మెలందు పాల్గొనగా బర్తరఫ్ అయిన కార్మికులను మరల పనిలోకి తీసుకోవడం. 4. యూనియనులు ఏర్పరచుకొనే హక్కు ఉండటం. 5. అధికార యూనియన్లను రద్దు చేయడం. 6. రాజకీయ ఖయిదీలు విడుదల. 7. సమ్మె కమిటీల సభ్యులపై కక్షసాధింపు వ్యతిరేకంగా రక్షణ కల్పించబడటం. 8. మధ్యలికమైన ప్రజాస్వామిక హక్కుల హామీ.

ఇప్పటివరకు ప్రభుత్వం వేతనాలు పెంచడానికి, సమ్మె హక్కును గుర్తించడానికి, ప్రభుత్వ ఆదుపులో ఉండే యూనియన్లకు స్వేచ్ఛా ఎన్నికల నిర్వహణకు ఆమోదించినది. అయినప్పటికీ కార్మికులు కొన్ని చోట్ల ఇంకా పనిలోకి వెళ్లలేదు. తమ డిమాండ్ల కోసం కొన్ని చోట్ల సమ్మెను కొనసాగిస్తున్నారు. కార్మికులు అనేకమైన రాజకీయ పరమయిన కోర్కెలను కోరడం గమనించదగినది.

పోలెండ్ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైనట్లు గత సంవత్సరమే అధికారులు అంగీకరించారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అప్పటి ప్రధాని పీటోర్ జారోజెవిజ రాజీనామా చేయటంతో ఈ విషయం రృవపడింది. దివాలికిపోలెండ్ ఆర్థికవ్యవస్థ రష్యన్ ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉంది. పోలెండ్ పశ్చిమ యూనిరన్ దేశాలకు 20,000 కోట్ల రూపాయలు ఋణపడి ఉంది. గత సంవత్సరం దేశ పారిశ్రామిక అభివృద్ధి 4.9 శాతం ఉండగలదని అంచనా వేయగా కేవలం 0.7 శాతం మాత్రమే పెరిగింది. ప్రభుత్వం దిగుమతులను తగ్గించి, అహారపదార్థాల ధరలను పెంచడానికి ప్రతిపాదనలు చేయటంతో సమ్మెలు ప్రారంభమైనాయి.

సోవియెట్ నాయకులు, పత్రికలు, ఇప్పటివరకు పోలెండ్ కార్మికుల సమ్మె పట్ల మవునం దాల్చటం జరిగింది. సోవియెట్ నాయకుల అనుమతి లేనిదే పోలెండ్ ప్రభుత్వంకార్మికుల డిమాండ్లను ఆమోదించలేదు. బలప్రయోగం చేస్తే, పరిస్థితి విషమించిపోవచ్చు. ప్రస్తుత పరిస్థితి కొనసాగి, చేయిదాటిపోతే సోవియెట్ యూనియన్ జోక్యమే చేసుకోవచ్చు. గత 35 సంవత్సరాలుగా పోలెండ్ రాజకీయ వ్యతిరేకులు, రైతులవట్ల సహన భావమును అనుసరించడానికి రష్యా అనుమతించినది అని చెప్పవచ్చు. పోలిష్ కమ్యూనిస్టు పార్టీ ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టీకి సన్నిహితంగా ఉంటుంది. చెకోస్లావాకియాలో 1968లోనూ, 1979లో అఫ్ఘనిస్తాన్‌లో రష్యా జోక్యమునుపోలిష్ కమ్యూనిస్టుపార్టీ హర్షించ లేదని కొందరి పరిశీలకుల భావం. అది ఐరోపా ఆర్థిక సంఘములో సన్నిహిత సంబంధం ఉండవలెనని కోరుతుంది.

ఏమయినా, పోలిష్ కార్మికుల పోరాటమును ప్రజాస్వామికవాదులు హర్షిస్తారు. వారి జీవనస్థాయి నానాటికి తగ్గిపోవుచున్నది. అక్కడ కార్మికులు ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతున్నారు. కాబట్టి అన్ని దేశాలలోని ప్రజాస్వామిక వాదులు వారికి మద్దతునివ్వవచ్చు. వీరికిమద్దతుగానే అమెరికా నౌకా కార్మికులు పోలిష్ సరుకులను నౌకలనుండి దించడానికి నిరాకరించడం జరిగింది. పోలెండ్ ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్నుండి బయటపడటం ప్రధాన సమస్య.

-రాయిడి శేషయ్య.

అంతర్జాతీయ అంధత్వ నివారణ సంఘం అధ్యక్షుడు సర్ జాన్ విల్సన్ ఇటీవల ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నారు.

హరిజనులుగా క్రైస్తవులు?

ఏలూరు, సెప్టెంబరు 29: హరిజనులు షెడ్యూల్డు కులాల జాబితాలో ఉండటం వల్ల వారికి విద్యా, ఉద్యోగ నదుపాయాలతో పాటు సౌకర్యాలు [రిజర్వేషన్లు] ఉన్నవి.

అయితే హరిజన క్రైస్తవులు మాత్రం వెనుకబడిన తరగతులు [బాక్వర్డ్ క్లాసులో] జాబితాలో ఉన్నారు. వీరికి పై వారికి ఉన్న విద్యా, ఉద్యోగ నదుపాయాలు లేవు.

ఈ కారణంగా హరిజన క్రైస్తవులకు చెందిన [illegible] విద్యార్థులు విద్యా సంస్థలలో [illegible] కోరకు, స్కాలర్‌షిప్‌ల కొరకు, ఉద్యో[illegible] దరఖాస్తులు పెట్టుకొనేటప్పుడు [illegible] షెడ్యూల్డు కులాల వారమని తెలుపుటకై హరిజనులు అని కుల సర్టిఫికెట్ల మీద ఉదహరిస్తున్నారు. వ్యాయగాధికార్లు, తహసీలుదారులు దృవీకరించవలసిన ఈ సర్టిఫికెటు మీద డేవిడ్ సన్ ఆఫ్ అబ్రహాం అని ఉంటే, అలాంటి వాటిని తహసీల్దారు త్రిప్పి పంపుతూ, హరిజన మాల లేక అది ఆంధ్ర ఏ కులమైనది స్పష్టంగా ఉదహరించవలసిందిగా చెబుతున్నారు. దీనితో వారిగొంతుకలో వచ్చి వెలక్కాయ పడుతున్నదని.

హరిజనులు అంటే కులం కాదు. క్రైస్తవులు అంటే మతం సూచిస్తుంది. మాల లేక, అది ఆంధ్ర [మాదిగ] అని కులం పేరు ఉదహరించాల్సి ఉన్నది. ఈ రెండూ హిందూ మతంలోని ఒక షెడ్యూల్డు కులానికి చెందిన రెండుశాఖలు. ఈ కారణంగా హరిజన క్రైస్తవులు ఉదరపోషణార్థమై ఏమతం ఏర్పరుకొంటారో అని ప్రశ్న వస్తున్నది.

లోకువ

లోకువ అనే భావం వేరు పురుగు లాటిదని నావిశ్వాసం. లోకువఅంటే ఏమిటి అని ఆలోచిస్తే, కనుక, చేజేతులారా మనం ఒకళ్లకి మన యావత్ శరీరం మీద యిచ్చే అధికారమా? ప్రతివారికీ తెలియకుండా ఇది కాస్తో కూస్తో ఉంటుంది. మనసిచ్చి మనసుపుచ్చుకోవటంలో అనలు లోకువేమిటి అనేది అంతు పట్టని విషయం. తలోకువ చాలా రకాలుగాఉంటుంది. ఒకొక్కళ్లకి ఒకొక్కటి.

లోకువ అనేది మనసులో ప్రవేశిస్తే ఇంక ఏ పనికి చోటు ఇవ్వక మనసులో స్థిరనివాసం ఏర్పరచుకుని అహర్నిశలు మనల్ని ఎవరైనా లోకువ చేస్తున్నారేమో? చీ వెధవ జీవితం అందరికీ లోకువే అనే నీరస భావాన్ని మనిషిలో సృష్టించివేయగా ఆనందంగా గడవవలసిన జీవితాన్ని ఆడనీయకుండా చేస్తుంది. నలుగురు కలిసినప్పుడు ఏదయినా వస్తుంది, అది సహజం. ప్రతి విషయం సరదాగా పోనిస్తే ఫరవాలేదు. లోకువ కనుక నన్ను చేస్తే? నన్ను అందరూ అలానే చేస్తారు. ఏమిటో అని బాధ పడ్డట్టు లోకువచేస్తున్నవాళ్లకు కనిపించామా? మన పనికొస్తా గోవిందా! ఏడిచే వాళ్లని ఇంకా మేము ఏడిపిస్తాం అనే దోరణిలో ఇంకా లోకువ కట్టేస్తారు సుమా!! జాగ్రత్తం సుమి.

ఒక మాస్టారుని తీసుకోండి. ఆయనలో ఏమన్నా కాస్త లోపం కనిపించిందనుకోండి. ఇంక ఆయనచెప్పేది వినరు. ఆయనని నానా ఇదిగానూ మాట్లాడతారు. ఇది ఒక రకం లోకువ.

కొంతమంది పెద్దవారు తమ పిల్లల వద్ద లోకువ అవుతారు. ఎదుటి పిల్లల్ని తిట్టి ప్రపంచానికే లోకువ అవుతారు. ఎన్ని అనుకున్నా ప్రేమ ఇచ్చి ప్రేమ, మర్యాద యిచ్చి మర్యాద పుచ్చుకోనేటపుడు లోకువ అనే పదానికి అస్కారం ఉండకూడదు. మనం ఏమన్నా అంటే ఎదుటి వారు ఎంత బాధపడతారో అనే విషయం ఒక్క క్షణం ఆలోచిస్తే మనం ఎవర్నీ లోకువచేయనేచేయం. ఇలాఆలోచించేవారు సాధారణంగా కనపడరు. అందంగా లేరని, వళ్లుసరిగా బట్టలు కుట్టించుకోరని మనం ఎవరి దగ్గరన్నా అనే ముందు మనం ఎలా ఉంటామో, మనలాటి వాళ్లే నీళ్లూనూ అని అనుకోవాలి. ప్రతి మనిషిని మనం ఆనందంగా ఎలా ఉంచాలి అని అనుకోవాలి. కానీ వీళ్లని ఎలా బాధపెట్టాలి అని అనుకోకూడదు. అందుకే దయచేసి ఎవ్వరినీ లోకువ చెయ్యవద్దు. మరి మీరు చెయ్యరుకదూ! నాకు తెలుసులెండి.

-నూధవపెద్ది విజయలక్ష్మి.

గాథా సప్తశతికి తమిళ సాహిత్యానికి భావసామ్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 29: హాల శాతవాహనుడు రెండవేల సంవత్సరాలక్రితం సంకలనం చేసిన గాథా సప్తశతి, ఆకాలపు తమిళ సంగం సాహిత్యమూ ప్రజా సామాన్య జీవిత చిత్రణకే సంబంధించినవి గనుక వాటిలో భావసామ్యం ఉందని బహుభాషా ప్రవీణులు శ్రీ ముడుంబై జగన్నాథరాజు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సాహిత్య సమావేశంలో తెలిపారు. శ్రీ జగన్నాథరాజు తమిళనాడులోని రాజపాలెం వాస్తవ్యులు. దక్షిణాత్య భాషలన్నిటిలోను రచనలు చేశారు. ముఖ్యంగా తెలుగు, తమిళ కావ్యాలను పరస్పరం అనువదించారు.

ఈ సమావేశాన్ని ప్రాకృత అకాడెమీ ఏర్పాటు చేసింది. శ్రీ జగన్నాథరాజు గాథా సప్తశతి తమిళసంగం సాహిత్యం అనే విషయమై సుదీర్ఘంగా ప్రసంగించారు. సంగం సాహిత్యంలోని అగనానూరు, పురనానూరు, ముత్తొళాయిరం మున్నగువాటినుంచి పెక్కు కవితలను ఉదాహరించారు. వాటికీ గాథాసప్తశతిలోని గాథలకు గల పోలికలను వివరించారు.

అధ్యక్షత వహించిన డాక్టర్ బి. రామరాజు, ముఖ్యాతిథిగా విచ్చేసిన డాక్టర్ పి. జి. లాల్కే ప్రాకృత సాహిత్య పరిశోధన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

ప్రారంభంలో ఆంధ్ర బ్యాంకు సెక్రటేరియట్ ఆఫీసరు శ్రీ తేళారాజు కృష్ణమూర్తి స్వాగతం చెప్పగా పిదప శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, శ్రీధిరుమల రామచంద్ర, శ్రీ జగన్నాథరాజు వైదుష్యాన్ని ప్రశంసిస్తూ పద్యాలు, శ్లోకాలు చదివారు. పిదప ప్రాకృత అకాడెమీ అధ్యక్షుడు శ్రీ తిరుమల రామచంద్ర శ్రీ జగన్నాథరాజును పటు తాలువతో సత్కరించారు. అకాడెమీ కార్యదర్శిని డాక్టర్ కె. కమల ధన్యవాదాలతో సమావేశం సమాప్తమైంది.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగిననమావేశంలో శ్రీజగన్నాథరాజుతెలుగు—తమిళ భాషల బాంధవ్యాన్ని గురించి ప్రసంగించారు. ఈ రెండు భాషలూ ఒకే కోవకు చెందినవని, సహస్రాబ్దాలుగా ఉభయజాతులకూ సంబంధం వుందని, ఉభయ సాహిత్యాలు పరస్పరం అదాన ప్రదానాలు చేసుకొన్నాయని ఆయన అన్నారు. కంబకవిని కాకతీయ చక్రవర్తులు గౌరవించారని, తెలుగులోని గొప్ప కావ్యాలు ఎన్నో తమిళనాడులో వెలశాయని ఆయన అన్నారు.

అధ్యక్షత వహించిన సాంకేతిక శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి, ముఖ్య అతిథి. హిందీ మహా విద్యాలయం వైస్ ప్రిన్సిపాలు శ్రీ కె. ఆర్. సుబ్రహ్మణ్యం ఇతనీదన్నా పవార్ విశేషకులు సమావేశంలో చెప్పారు. శ్రీ డాక్టర్ ఉడుపి దక్షిణామూర్తి శాస్త్రి తెలుగు తమిళ సంబంధాలు కొనసాగుతూ మరింత సమైక్యాన్ని సంపాదించాలని కోరారు.

శ్రీకృష్ణదేవ రాయాంధ్ర భాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు ప్రారంభంలో స్వాగతం చెప్పారు. శ్రీ తిరువళ్ళ రామచంద్ర ప్రధానవక్తను పరిచయంచేశారు. శ్రీ అక్కిరాజు జనార్దనరావు ధన్యవాదాలు సమర్పించారు.

—:o:—

భారత అమెరికాలు సహకరించుకునే పాజక్టుల గుర్తింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: భారత్—అమెరికాలు సహకరించుకునే అవకాశాలు గల నాలుగు నిర్దిష్ట రంగాలకు సంబంధించిన పెక్కు ప్రాజెక్టులు గుర్తించబడినవి. ఉభయదేశాలకు చెందిన వ్యవసాయ విషయాల ఉపసంఘం మూడురోజుల పాటు సమావేశం జరిపాక ఈ నిర్ణయాలు చేసింది.

ఈ నాలుగు ఇవి: వ్యవసాయపరిశోధన—విద్య, సాధనసామగ్రి రూపంలో పెట్టుబడులు వాటికి సంబంధించిన పెక్నాలజీ, సహజ సంపదల వినియోగం, విస్తరణ—శిక్షణ కమీషన్ సహ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్.పూరి, శ్రీ డేల్ ఇ—హాట్‌వే.

ఎరువుల వాడకం, వాటి ఉత్పాదక పెక్నాలజీ, ఆర్గనిక్ ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాల పరీక్ష విషయాలకుసంబంధించిన పెక్నాలజీలో రెండుదేశాలు సహకరించుకుంటాయి. ఇంకా జల సంపద అభివృద్ధి, వరదనిరోధం, వన్య మృగ పరిరక్షణ వంటి వాటిలో కూడా సహకారం నెరపుతారు.

మార్కెట్‌లో చక్కెర దొరకదు

పూనే, సెప్టెంబరు 29: దేశంలో చక్కెర నిల్వలు క్రమంగా తరిగిపోతున్నాయని, ఈ కారణంగా అక్టోబర్ నుండి మార్కెట్‌లో చక్కెర దొరకదని మహారాష్ట్ర రాష్ట్ర చక్కెర కాంగార్ సమితిని ముందలి అధ్యక్షుడు శ్రీ తుషార్ పవార్ విలేకరుల సమావేశంలో చెప్పారు.

ప్రముఖ సంగీత విద్వాంసుడు రాజశేఖరంకు సన్మానం

బాపట్ల, సెప్టెంబరు 29: ప్రముఖ సంగీత విద్వాంసులు, బహుభాషా కోవిదులు, ప్రభుత్వ సంగీత కళాశాల మాజీ అధ్యాపకులు, గాందేయవాది అయిన శ్రీ శిష్టుల సత్యనారాయణ రాజశేఖరం దంపతులను భావపురి సన్మానసంఘంవారు వేలాది రసజ్ఞుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.

శ్రీ భావనారాయణస్వామివారి ప్రాంగణంలో జరిగిన ఈ సభకు సబ్‌జడ్జి శ్రీ జె. వి. నరసింహం అధ్యక్షత వహించారు.

వేద స్తవచనానంతరం శ్రీ రాజశేఖరం దంపతులను సలువురు పుష్పమాలాలంకృతులచేసి వెయ్యన్నూట పదహారు, నూతన వస్త్రాలతో సన్మానించారు. శ్రీ రాజశేఖరం నిస్వార్థ కళాకారుడని, నిరాడంబరుడని, ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర గ్రంథంలో వీరి పేరు కూడా లిఖించబడిందని, తమ భూమిని పేదలకు దానంచేసిన సర్వోదయ సిద్ధాంతవాదియని, హరిజన కుటుంబంతో బంధుత్వం కలుపుకున్న గొప్ప సంఘ సంస్కర్తయని తెలుగులోకం శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి, కళాప్రపూర్ణ శ్రీమతి పూటుకూరి లక్ష్మీకాంతమ్మ, శ్రీ టి. నీలకంఠశాస్త్రి, శ్రీ కనకాచార్యులు, మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ తాళ్లూరి జియ్యరుదాసు, వై. రామయ్య ప్రభృతులు శ్లాఘించారు.

శ్రీ సంతులు కృష్ణమూర్తి పురజనులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వందన సమర్పణ చేశారు.

సభానంతరం శ్రీ రాజశేఖరం తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ "ఎందరో మహానుభావులు, అందరికి వందనములు" కీర్తనలో తమ కచేరీ ప్రారంభించి శ్రోతలను ఆనందింపచేశారు. వయొలిన్, రేడియో విద్వాంసులు శ్రీ ముదునూరి రాధాకృష్ణమూర్తి మృదంగం, శ్రీ పోలాసం శ్రీనివాసరావు కంజీర ప్రక్క వాయిద్యాలతో పాల్గొన్నారు.

మా ఊరి సమస్య

(ఈ క్రింది "మా వూరి సమస్య"పంపిన వారందరికీ ఒక నెలలోజాల పాటు ఆంధ్ర పత్రిక పంపుతాము. సౌకర్యాన్నిబట్టి విజయవాడ—హైదరాబాదు విజిషన్‌లో ఏదోఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులోపైనుమాత్రమే వ్రాసిపంపవలెను.)

మామిడియాల్

మావూరిలో వీధిదీపాలు వెలుగవు. రోడ్ ఉంది కాని బస్ రాదు.

కె. మధుసూధన్ రెడ్డి, మామిడియాల్, గజ్వేలు తాలూకా, వయా సామలపర్తి. [మెదక్]

అటికెల గుండు

మా గ్రామం చుట్టూ 15 బ్రాహులు ఉన్నాయి కాని మాకు మంచినీటి కొరత తప్పటం లేదు.

బి. సత్యనారాయణ, అటికెల గుండు, పత్తికొండతాలూకా [కర్నూలు] 518347

పుసుకొల్లు

మావూరికి పాయిఖానా సౌకర్యంలేదు. కలపర్తి శ్రీ కనకేశ్వరశర్మ, పుసుకొల్లు, వయా పెదపాడు, ఏలూరుతాలూకా [పశ్చి.] 534437

దినఫలం

30-9-80. మంగళవారం

ఈ సం. 1902 ఆశ్వయుజం—8

మేషం: ఆదాయం గలదని, వ్యాపారానుకూలత గలదనీ, ఆరోగ్య భంగం లేదనీ, చాలా మందికి సాహిత్యపరంగా అవకాశాలు, ధన లబ్ధి గలదనీ చెప్పదగిన దినం.

వృషభం: మీరు చేసే పనులలో, మీకు సర్వానుకూలత చెప్పదగిన దినం. దినఫలం ఉత్తమం. రావలసిన ధనం అనుకున్నట్లు అందే దినం.

మిధునం: వూరక తాపత్రయపడే లాభం లేదు. అనుకున్నట్లు కార్యం పరవేరదు. ఉద్యోగంలో ఏదో యిబ్బంది ఎదురు కాగలదని చెప్పదగిన దినం.

కర్కాటకం: ఉత్తరాల మూలాన అనేక విషయాలు తెలవకొంటారు. కృషిచేసి, వ్యాపార వ్యవహారాలలో అనుకూలత, లబ్ధి పొందండి. ఆరోగ్యలోపం లేదు.

సింహం: బంధువుల రాక, మిత్ర గోష్ఠి, ధనలబ్ధి, కార్యానుకూలత, ఇన్నీ ఒకదాని వెంట ఒకటి సంభవించే దినం. ఉత్తమ దినంగా భావించండి.

కన్య: మీరు చేసే ఉద్యోగంలో, వ్యాపారంలో, వృత్తిలో ఏవో ఆటంకాలు ఎదురవుతవి. దానికితోడు అనారోగ్యం కనిపించగలదు.

తుల: దైవకార్యానుకూలత, పూజా పునస్కారాలతో దినం గడవటం, కించిత్తు ఆదాయం, హడావుడిగా శ్రమకరంగా దినం గడిచిపోతుంది.

వృశ్చికం: ఆదాయం గల దినం. వ్యాపార లాభం ఆశించినంతకన్నా అధికంగా ఉండగలదు. యత్న కార్యసాఫల్యం, పుణ్య కార్యాచరణకు అనుకూల దినం.

ధనుస్సు: వ్యాపారం చేసేవా, వృత్తిలో శ్రమించేవా, సాహిత్య కళారంగాలలో మీకు ప్రవేశమున్నా, క్రీడారంగానుభవం ఉన్నా అనుకూలత చెప్పదగిన దినం.

మకరం: దినఫలం ఉత్తమం. ఆదాయం గలదు. అప్రయత్న ధన లబ్ధి చెప్పదగిన దినం. బంధు గోష్ఠి సంభవం. నూతన విషయాలు తెలిసికోగల దినం.

కుంభం: కొత్త మిత్రులు చేరినారు కదా! ఇక వారి మూలాన ఇబ్బందులు మొదలు, అనవసరపు కార్యాలలో జోక్యం ఏర్పడవచ్చు. అది మంచిదికాదనే రుజువు అవుతుంది.

మీనం: ఆరోగ్య లోపం, పూజా పురస్కారాలు నెరవేరటం, ఆత్మీయులు ఇంటికి రావటం, ధన వ్యయం చెప్పదగిన దినం.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి.

వినాయక దేవాలయాలకు కొత్త చట్టం

బొంబాయి, సెప్టెంబరు 29: స్థానిక సిద్ధి వినాయక దేవాలయాల నిర్వహణకు సంబంధించి త్వరలో ఒక కొత్త చట్టాన్ని రూపొందించనున్నట్లు మహారాష్ట్ర వ్యాయమంత్రి శ్రీ బాబాసాహెబ్ భోంస్లే నేడిక్కడ తెలియ జేశారు.

దేవాలయ నిర్వహణకై ఏడునుండి తొమ్మిదిమంది ట్రస్టీలను నియమించే ప్రతిపాదికకు కొత్త చట్టంలో వ్యవస్థకల్పించే విషయమై తమ విభాగం పరిశీలన జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ట్రస్టులో హైకోర్టు నుండి పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు లేదా తత్సమానమైన వారిని ట్రస్టీలుగా నియమించడం జరుగుతుందని శ్రీ భోంస్లే తెలిపారు. శాసనసభ వచ్చే నాగపూర్ సమావేశంలో దీనికి సంబంధించి బిల్లు ప్రవేశ పెట్టనున్నట్లు ఆయన చెప్పారు.

భక్తులకు ఎవరిమీద అపారవిశ్వాసం, గౌరవం ఉన్నాయో అటువంటివారిని ట్రస్టీలుగా నియమించనున్నట్లు ఆయన పత్రికా విలేఖరులకు తెలిపారు.

వరదలలో జాతీయ, రాష్ట్ర రహదార్లు ధ్వంసం

హైదరాబాదు, సెప్టెంబరు 29: వంశధార వరదల కారణంగా ఒక జాతీయ రహదారి, పన్నెండు ప్రభుత్వ రోడ్డు మార్గాలు ధ్వంసమయినాయని రహదారులు, భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ రోడ్లు పునర్నిర్మాణానికి 44.72 లక్షల రూపాయలు ఖర్చవుతాయని ఆయన తెలిపారు.

ప్రజాపనుల శాఖకు చెందిన ఈపన్నెండు రోడ్లలో 6 రోడ్లకు పడిన గండ్లను పూడ్చివేసి గత 23వ తేదీ నుంచి వాహనాల రాకపోకలకు వీలు కల్పించారు. మూడు రోడ్లను కూడ మరమ్మత్తులు చేశారు. మరో మూడు రోడ్లు దాదాపు పూర్తిగా నాశనం కావడం వల్ల వీటి మరమ్మత్తులకు మరకొంత కాలం పట్టవచ్చని తెలిసింది.

శ్రీకాకుళం, నరసన్నపేట, పాతపట్నం, హిరా మండలం తాలూకాలలోని ఈ రోడ్లు వరదలు వచ్చినప్పుడు 10 అడుగుల ఎత్తు నీటి వల్ల ధ్వంసమైనాయి. గండ్లు పడడం వల్ల సిమెంటు, తారు కొట్టుకుపోవడం వల్ల ఈ రోడ్లు నాశనమయ్యాయి. (హి.స.)

తేళ్లు

మనవి

ఆర్యా, ఎన్నో వందలమంది షార్ట్ హాండ్ నేర్చుకొనుచున్న విద్యార్థినీ విద్యార్థులు గుంటూరు, విజయవాడ వెళ్లి పరీక్షలు వ్రాయాలంటే నానా బాధలు పడుచున్నారు. షార్ట్‌హాండ్ పరీక్ష వ్రాయడానికి ఒక విద్యార్థిని వెళ్లాలంటే ఆమెకు మగ బాడీగార్డు ఉండాలి. భోజనానికి, ట్రావెలింగ్‌కు, ఇతర ఖర్చులకు చాల బాధలు పడాల్సి వస్తుంది. అసలే షార్ట్ హాండ్ పరీక్ష కష్టం. దానికితోడు ఇవన్నీ. కావున సాంకేతిక విద్యాశాఖామాత్యులు నర్సారావుపేటలో షార్ట్‌హాండ్ పరీక్షలు జరిగేలా చూచి పుణ్యం కుట్టుకోవలసిందిగా పత్రికా ముఖంగా మనవి చేస్తున్నాను. స్థానికంగా నూడు కళాశాల లున్నాయి. ఎన్నో టైపు రైటింగ్, షార్ట్‌హాండ్ ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయి. 60 వేల జనాభా కల్గి ఉన్నది.

శ్రీ కన్నెగంటి హనుమంతరావు, టైపిస్ట్, శ్రీ సుబ్బారాయ అండ్ వారాయణ కళాశాల, నర్సారావుపేట—522 601.

ప్రత్యేకపోలీసు దళం

ఆర్యా, కొన్ని వర్గాల ప్రజలను రిక్రూట్ చేసుకోడానికి మాత్రమే పరిమితం చేస్తూ ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటుచేయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయం పోలీసు దళంలో సమైక్య తీసుకురావడానికే ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నట్లుగా ఉన్నది. అటువంటి ప్రత్యేక పోలీసు దళం ఏర్పాటు ఇతర వర్గాలకు చెందిన ప్రజలలో అసమంజసాలకు ఆస్కారం కల్గిస్తుంది. కావున సమాజ శ్రేయస్సు దృష్ట్యా కుల, మతాల విచక్షణ లేకుండా పోలీసు దళంలోకి రిక్రూట్ చేసుకోవాలని విజ్ఞప్తి చేయుచున్నాను.

దీని శరంగపాలెయ్

నారాయణ పేటలో గణేశ్ నిమజ్జనం

మహబూబ్‌నగరు జిల్లా నారాయణపేట పట్టణంలో గనేశ్ చవితి సందర్భంగా 42 విగ్రహాలను ప్రతిష్ఠించారు. 11 రోజుల పండుగ అయిన తరువాత వాటిని పెద్ద వూరేగింపులో తీసుకెళ్లి బరమ్ చెరువులో నిమజ్జనం చేశారు. 4 నేల అన్నార్థులకు అన్నదానం జరిగింది. ఉరేగింపు రాత్రి 10 గంటలకు ప్రారంభమై ఉదయం 9 గంటల దాకా జరిగింది. విద్యుచ్ఛక్తి ఇంజినీరు, శ్రీ సుదర్శనరావు తాత్కాలికంగా 54 స్తంభాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేశారు. ఆర్. డి. ఒ. కె. మంగపతిరావు, మక్తల్ తాసీల్దారు శ్రీ ఎ. దామోదర్, కన్వీనరు శ్రీ ఎ.సిద్ధరామప్ప ఏర్పాటు చక్కగా చేశారు. జిల్లాకలెక్టరు శ్రీ జి. నారాయణరావు పట్టణానికి విద్యుచ్ఛక్తి తెప్పించినందుకు కన్వీనరు కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబ్‌నగర్ జిల్లా

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

తక్కావీ రుణాలు రద్దుచేసి విద్యుత్ వినియోగముపై ఆంక్షలు తొలగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి చేసిన నిర్ణయాన్ని అభినందిస్తు గద్వాల, మున్సిపల్ మాజీ చైర్మ శ్రీ సుబ్బారెడ్డి, గద్వాలతాలూకా రైతు సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ చింతరేవుల శ్రీనివాసరావు, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడుశ్రీరాములు ఒక సందేశాన్ని పంపుతూ రైతుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని మిగతా రుణాలను కూడ రద్దు చేసి రైతులకు నూతన జీవితం ప్రసాదించవలసిందిగా విజ్ఞప్తిచేశారు. రైతులకు రాయితీలు ప్రకటించినందువల రైతు జీవితములోనూ తన ఆధ్యాయము ప్రారంభమైనదని పట్టణ ఇందిరా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కే. వెంకటస్వామి, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం రైతులకు వరప్రసాదమువంటిదని గద్వాల తాలూకా స్వచ్ఛంద సాంఘిక సేవా కార్యకర్త శ్రీ పి. లాజరస్, డా. కే. శ్యాంన్న హర్షం ప్రకటించారు.

బాలాంజనేయ ఉత్సవాలు

మహబూబ్‌నగరు—టవున్‌పోలీసు స్టేషన్ సమీపంలో శ్రీ బాలాంజనేయ భక్త సమాజం ప్రతినిధి: పి. విజయలక్ష్మి.

వారు శ్రావణ శుద్ధపాడ్యమి సోమవారంనుండి భాద్రపద శుద్ధ పంచమి ఆదిత్యవారము వరకు లోక కళ్యాణార్థమై అఖండ దీపారాధన నిత్య పూజలు, భజన, ఆధ్యాత్మిక ప్రవచనములు నిర్వహించారు. శ్రీయుతులు గోటూరి లక్ష్మారెడ్డి, బాలకృష్ణగౌడ్, ఏ. శ్రీనివాసరెడ్డి, జాజాపూర్ అనంతరెడ్డి, ససుల సాయిరెడ్డి, రామచంద్రయ్య, గడెనతిరెడ్డి, రామచంద్రయ్య, గణపతిరెడ్డి, హనుమంతు (టీచర్) మహానంది యాదవ్, నరసింహారెడ్డి అయ్యంగార్, బాల్‌రాం లెక్చరర్, పి. అనంతరెడ్డి, శ్యామరెడ్డి, బి. లక్ష్మారెడ్డి, మురళీకృష్ణ ఏర్పాటు చేశారు. శ్రీయుతులు కొండారెడ్డి (పెట్రిలైజర్స్) చాల నిష్ఠతో పనిచేశారు. శ్రీ ఆంజనేయస్వామి అభిషేకం జరిగింది.

శెనగలు ధర పెరుగుదల: వేరుశెనగల తగ్గుదల

హైదరాబాద్, సెప్టెంబరు 28: తెలంగాణా ప్రాంతంలోని వివిధ మార్కెట్‌లలో ఈ వారంలో వ్యవసాయోత్పత్తుల ధరలు ఈ క్రింది విధంగా వున్నాయి:

ధాన్యం:

వరంగల్‌లో ధాన్యం మసూరి రకం క్వింటాలుకు 5 రూపాయలు తగ్గాయి. హంస రకం రు. 2.75 పైసలు పెరిగాయి. బాదేపల్లిలో కూడా రు. 3.75 పైసలు ఎక్కువకు అమ్మాయి. భువనగిరిలో రు. 117.40 పైసలకు అమ్మాయి.

బియ్యం:

హైదరాబాద్‌లో సాంబారు మొదటిరకం 5 రూపాయలు పెరగగా, రెండవరకం రు. 220 వద్ద స్థిరంగా వున్నాయి. మసూరి మొదటిరకం రు. 245 వద్ద రెండవరకం రు.215వద్ద స్థిరంగా వున్నాయి.

జొన్నలు:

హైదరాబాద్‌లో జొన్నలు (తెల్లని) ఒక రూపాయి పెరిగాయి. నిజామాబాద్‌లో రు. 146.50 వద్ద స్థిరంగా వున్నాయి పచ్చజొన్నలు రు 97 వద్ద స్థిరంగావున్నాయి. వరంగల్‌లో 81 రూపాయలకు అమ్మాయి.

సజ్జలు:

హైదరాబాద్‌లో రు. 100 వద్ద స్థిరంగా వుండగా, వరంగల్‌లో 100 రూపాయలకు అమ్మాయి.

గోధుమలు:

హైదరాబాద్‌లో బన్సీ గోధుమలు 7 రూపాయలు, షర్బతి గోధుమలు 10 రూపాయలు ఎక్కువకు అమ్మాయి.

కందులు:

హైదరాబాద్‌లో 260 రూపాయలకు అమ్మాయి.

మినుములు:

నిజామాబాద్‌లో రు. 285.50 పైసలు — పెరిగాయి 10 రూపాయలు తగ్గాయి.

లకు అమ్మాయి.

పెసలు.

హైదరాబాద్‌లో 10 రూపాయలు తగ్గాయి. నిజామాబాద్‌లో 287 రూపాయలు, వరంగల్‌లో 225 రూపాయలకు అమ్మాయి.

సెనగలు:

హైదరాబాద్‌లో బాగానే అంటే 40 రూపాయలు పెరిగాయి నిజామాబాద్‌లో రు. 383.25 పైసలకు అమ్మాయి.

వేరుశెనగలు:

బాదేపల్లిలో వేరుసెనగలు ఒక్కసారిగా రు. 152.50 తక్కువకు అమ్ముడు పోయాయి.

ఆముదాలు:

హైదరాబాద్‌లో రు. 280 వద్ద స్థిరంగా నే వున్నాయి. బాదేపల్లిలో రు. 273.10 పైసలకు అమ్మాయి.

నువ్వులు:

హైదరాబాద్‌లో రు. 480 రూపాయలు అమ్మాయి.

మిర్చి:

హైదరాబాద్‌లో నిప్పు (మేలురకం) రు. 550 వద్ద స్థిరంగా వున్నాయి. నిజామాబాద్‌లో బాగానే అయా 180 రూపాయలు తగ్గాయి. వరంగల్‌లో 10 రూపాయలు ఎక్కువకు అమ్మాయి.

హైదరాబాద్‌లో మిర్చి (సాప్టిరకం) 10 రూపాయలు, నిజామాబాడ్‌లో 25 రూపాయలు తగ్గాయి.

పసుపుకొమ్ములు:

హైదరాబాద్‌లో పసుపు కొమ్ములు (పిడుగురకం) 30 రూపాయలు తగ్గగా, నిజామాబాద్‌లో రు. 37.25 పైసలు పెరిగాయి.

జగిత్యాలలో విద్యుచ్ఛక్తి సరఫరాలో అంతరాయం

జగిత్యాలలో గత నెల రోజులుగా ప్రతి రోజూ గంట లేదా రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది.

విద్యుత్ శాఖకు పురపాలక అధికారులకు మధ్య సదవగాహన లేకపోవడం వలన ఈ అంతరాయం ఏర్పడుతున్నది.

అంగడి గద్దె ట్రాన్స్‌ఫార్మర్‌లో ప్రతి రోజూ ఏదో అంతరాయం ఏర్పడి ఆ ప్రాంతంలో గంటల తరబడి కరంట్ పోవడం మామూలు విషయమై పోయింది.

మాడిపోయిన బల్బుల స్థానాన్న క్రొత్తవి అమర్చకపోవడం వలన గతుకుల రోడ్ల వద్ద ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారు. తరుచు కరంట్ పోవడం వలన నడిరోడ్డు మీద దొంగలు ప్రయాణికులను దోచుకుంటున్నారు. ఈ మధ్య పట్టణంలో పెద్ద ఎత్తునే దొంగతనాలు జరుగుతున్నాయి.

ప్రజలు ఎన్ని పిర్యాదులు చేసినా విద్యుత్ విభాగానికి చెందిన అధికారులుకానీ, పురపాలక సంఘం వారు కానీ పట్టించుకోవడం లేదని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. (హి. స.)

విద్యార్థిపై పోలీసు దౌర్జన్యం

దర్యాప్తునకు హామీ

జగిత్యాల అన్నపూర్ణ థియేటర్ వద్ద ఈ నెల 20వ తేదీ ఉదయం 8 45 గంటలకు ఒక విద్యార్థి మీద పోలీసుదౌర్జన్యం జరిపాడని విద్యార్థులు ఆరోపించారు.

స్థానిక పాటశాల సహాయార్థం ఆ రోజున సినిమా ప్రదర్శన ఒకటి ఏర్పాటు చేశారు. ఆ సమయంలో టికెట్లు తీసుకునే జనాని అదుపులో పెడుతున్న ఒక పోలీసు విచక్షణా రహితంగా ఎనిమిదవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని తీవ్రంగా కొట్టడంతో, ఇందుకు తమ నిరసనను తెలియచేస్తూ స్థానిక పాటశాలల విద్యార్థులందరు ప్రదర్శనను జరిపారు.

ఆ పోలీసుపై విద్యార్థులు చేసిన ఆరోపణను విచారించి తగిన చర్య తీసుకుంటామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. యాదగిరి విద్యార్థులకు హామీ ఇచ్చారు. (హి. స.)

మల్యాల ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం

కరీంనగరం జిల్లా మల్యాల సమితిశాఖ శాస్త్రోపాధ్యాయ సంఘం ఎన్నికలలో ఈ క్రిందివారు కార్యవర్గానికి ఎన్నికయినారు. అధ్యక్షులు శ్రీ బి. రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ యం. వి. నరసింహారెడ్డి, శ్రీ కె. దామోదర్‌రావు. కార్యదర్శి: శ్రీ పి. రాజేశ్వర్ రావు. సంయుక్త కార్యదర్శులు: శ్రీ జి.రాజిరెడ్డి, శ్రీ వి.నారాయణ.ఆర్థిక కార్యదర్శి: శ్రీ యం. నారాయణరెడ్డి. ఆర్థిక సభ్యులు శ్రీ జి. వెంకటరెడ్డి, శ్రీ వి. రాజలింగం.

వేములవాడలో గణపతి ఉత్సవం

కరీంనగరు జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర సంస్కృత డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గణపతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా వినాయక విగ్రహప్రతిష్ఠ, భజన, హరికథ, పురాణ కాలక్షేపాలు జరిగాయి

చివరిరోజున శ్రీ గుమ్మన లక్ష్మీనరసింహ శర్మచే అష్టావధాన కార్యక్రమము జరిగింది. ఈ సభకు మధురకవి శ్రీ మామిడిపల్లి సాంబశివశర్మ అధ్యక్షత వహించారు. పృచ్ఛకులుగా శ్రీ టి. శ్రీహరిశర్మ, హరిప్రసాద్, అనంతరాజశర్మ, విజయ నర్సింహారావు మొదలైన వారు పాల్గొన్నారు. అష్ట వధానంకార్యక్రమం అనంతరం విద్యార్థులు శ్రీ శర్మను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. శ్రీ సోమనాథ శర్మ స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ శ్రీ అచ్యుత శర్మ వందన సమర్పణ చేశారు. విద్యార్థులు వినాయక విగ్రహాన్ని వాగేంపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. (హి.స.)

పులయ్య ప్రథమ వర్ధంతి

కరీంనగర్ జిల్లా వేములవాడ శ్రీ గీతా మందిరంలో ప్రముఖ సంఘ సేవకులు, బలహీన వర్గాల నాయకుడు శ్రీ ఎ. వి. పుల్లయ్య యాదవ్ ప్రథమ వర్ధంతి సభ జరిగింది. సిరిపిల్ల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల మహాసభ అధ్యక్షుడు శ్రీ గోవర్ధన్ యాదవ్ ప్రసంగిస్తూ, ఆయన సేవలను కొనియాడారు. (హి. స.)

మెట్‌పల్లి సమితిలో గుడిసెల నిర్మాణం

మెట్‌పల్లి సమితిలోని 50 గ్రామాల్లో నిజామాబాద్ లో రు. 10.75 పైసలు ఎక్కువకు అమ్మాయి.

ఉల్లిపాయలు:

హైదరాబాద్‌లో 3 రూపాయలు పెరిగాయి. నిజామాబాద్‌లో రు. 10.25 పైసలు తగ్గాయి.

ధనియాలు:

హైదరాబాద్‌లో 20 రూపాయలు పెరిగాయి.

పసుపు:

హైదరాబాద్‌లో 10 రూపాయలు తక్కువకు అమ్మాయి.

బెల్లం:

హైదరాబాద్‌లో అనకాపల్లిరకం 5 రూపాయలు తగ్గాయి. మెదక్‌రకం మీదా 10 రూపాయలు తగ్గాయి.

కరీంనగర్ జిల్లా

కాకతీయ కాలువకు గండిని పొడిచిన 11 మంది అరెస్టు

జగిత్యాల తాలూకా బట్టుగుర్రాజపల్లి వద్ద శ్రీ రాంసాగర్/ప్రాజెక్టు కాకతీయకాలువ 54వ మైలు తర్వాత గండిపడిచిన 11 మందిని ఈనెల 17వ తేదీన అరెస్టు చేశారు.

కాకతీయ కాల్వకు గండిపడిచి ఆనీటితో వ్యవసాయం చేసుకొంటున్న బట్టుగుర్రాజపల్లి గ్రామస్థులను ప్రాజెక్టు అధికారుల పిర్యాదుపై పోలీసులు అరెస్టు చేశారు.

దాదాపు 15 అడుగుల వెడల్పు గల కాలువకు గండిపొడవడం, అక్రమంగా నీటిని వాడుకోవడం, ప్రభుత్వ కట్టడాన్ని త్రవ్వడం చర్యలకు పాల్పడినటు పోలీసులు వీరిపై కేసు నమోదు చేశారు.

జగిత్యాల అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రజబ్‌సయ్యద్ అలీ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. (హి.స.)

వీడ్కోలు.

కరీంనగరు శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల తెలుగు లెక్చరర్ శ్రీ పి. వి. మబ్రహ్మణ్యం ఖమ్మంకు బదిలీ అయిన సందర్భంగా విద్యార్థులు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు.

సభకు ప్రిన్సిపాల్ శ్రీ డి. రామకృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీ పి. రమేష్‌చంద్ర, శ్రీ కేదారలింగం లెక్చరర్ కళాశాలకు చేసిన సేవలను కొనియాడారు.

రు. 318.68 కోట్ల రుణాలు పంపిణీ

కరీంనగర్ జిల్లా, వ్యవసాయాభివృద్ధి బాంకు గత సంవత్సరం రైతులకు 318.68 కోట్ల రూపాయలు రుణాలుగా ఇచ్చిందని కలెక్టరు శ్రీ కె. ఎస్. శర్మ చెప్పారు.

రైతులకు ఇచ్చిన రుణాలలో 259.63 కోట్ల రూపాయలు బాంకు వసూలు చేసిందని ఆయన తెలిపారు.

జిల్లాలో వ్యవసాయదారుల అవసరాలను తెలుసుకొని ఈ బాంకు అత్యధికంగా రుణాలు మంజూరు చేసినందుకు రాష్ట్రంలో మూడవ స్థానం లభించిందని శ్రీశర్మ చెప్పారు. (హి.స.)

కరీంనగర్‌లో 234 గ్రామాలకు టెలిఫోన్లు

కరీంనగర్ జిల్లాలో వున్న 105 గ్రామాలలో 234 గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యం ఉందని, తెలంగాణా ప్రాంత టెలీ కమ్యూనికేషన్స్ డైరక్టర్ శ్రీ ఎమ్. జిలాని తెలియ జేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14 శాతం గ్రామాలకు, తెలంగాణాలో 13శాతం గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యం ఉందని, కరీంనగర్ జిల్లాలో 20 శాతం గ్రామాలకు మాత్రమే టెలిఫోన్ సౌకర్యం ఉందని తెలిపారు.

కరీంనగర్ జిల్లాలో 59 టెలిఫోన్ ఎక్చేంజులు 184 పబ్లిక్ టెలిఫోన్ బూత్‌లు ఉన్నాయని, మార్చి 1981 నాటికి మరో 10 టెలిఫోన్ ఎక్చేంజులు, 31 పబ్లిక్ టెలిఫోన్ బూత్‌లను ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

సిద్దిపేటనుండి కరీంనగర్‌కు డైరక్టు డైలింగ్ సౌకర్యం త్వరలో కల్పిస్తామని, జగిత్యాల మెట్టుపల్లి సిరిసిల్ల, ఎక్చేంజీలను ఆటోమేటిక్ ఎక్చేంజీలుగా మార్చడానికి ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు.

కరీంనగర్ ఎక్చేంజీలోని 8 వందల లైన్లను వెయ్యికి పెంచడం వరంగల్, కరీంనగర్‌లకు ఎస్. టి. డి. సౌకర్యం ఒక ఏడాదిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

కరీంనగర్ జిల్లాలో 5 వేల జనాబా కలిగిన 27 గ్రామాలలో 19 గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యం కల్పించడం జరిగిందని, నగటున 650 మందికి ఒక టెలిఫోన్ ఉన్నదని, ప్రతి నాలుగు మైళ్లదూరంలో టెలిఫోన్ ప్రజలకు అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. (హి. స.)

సన్నకారు రైతులకు ఋణాల మంజూరు

మెట్‌పల్లి సంవాయితీ సమితికి సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ కె. నిజాముద్దీన్ ఇటీవల జరిగిన సమితి సలహా సంఘం సమావేశంలో వెల్లడించారు.

సమావేశానికి శాసన సభ్యుడు శ్రీ వర్దినేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సంస్థ కేటాయించిన ఐదు లక్షల రూపాయిలలో సస్య రక్షణ మందుల కొనుగోలుకు 70 వేల రూపాయలు, వ్యవసాయ పనిముట్లకు మూడువేలు, ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటుకు ఏడువేలు, భూమి చదును చేయడానికి 7500 రూపాయలు కేటాయించారు.

రైతులకు నాగలి ఎడ్లను కొని ఇవ్వడానికి 47 వేలు, వండ్లతోటల పెంపకానికి 10 వేలు, రైతులు నూతన వ్యవసాయ పద్ధతులలో శిక్షణ ఇవ్వడానికి ఐదువేల రూపాయలు కేటాయించినట్లు శ్రీ నిజాముద్దీన్ వివరించారు.

ఫిరిప్ పంట కాలంలో అధిక దిగుబడి ఇచ్చే వివిధ రకాల విత్తనాలను 5883 హెక్టార్లలో నాటారు. దీనిలో 2445 హెక్టార్లలో వరి, 2814 హెక్టార్లలో మొక్కజొన్న, 328 హెక్టార్లలో వేరుసెనగ, 242 హెక్టార్లలో పెసర వేసినట్లు ఆయన తెలిపారు.

పంటలను ఆయకట్టు ప్రాంతంలోకాక విడిగా వేశారనీ, ఆయకట్టు క్రింద లేని 13 మంది హరిజనులకు 5700 రూపాయిలు, షెడ్యూల్డ్ తెగల వారికి 1200 వెనుకబడిన తరగతుల వారికి 44 వేలరూపాయలు, ఇతరులకు 6600 రూపాయిలు

హైదరాబాద్ టి. వి. కార్యక్రమాలపై విమర్శ

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, సెప్టెంబర్ 28: హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం ప్రసారం చేసే కార్యక్రమాలు సంతృప్తికరంగా లేవని ఆదివారం నాడు ఇక్కడ జరిగిన ఒక గోష్ఠిలో వక్తలు విమర్శించారు.

టెలివిజన్ వర్తకుల సంఘం సరోవర్ హోటల్‌లో "నిర్మాణాత్మకమైన కార్యక్రమాల దిశలో టి. వి. కార్యక్రమాలు" అనే అంశంపై ఏర్పాటు చేసిన గోష్ఠిలో ఉస్మానియా విశ్వ విద్యాలయం కమ్యూనికేషన్, జర్నలిజం శాఖ అధిపతి ప్రొఫెసర్ బషీరుద్దీన్ ప్రసంగిస్తూ, తమ ప్రేక్షకులెవరో, వారు ఏవర్గం వారో, ఏభాష వారో ఇక్కడి టి. వి. కేంద్రానికి తెలియదని అన్నారు.

ప్రేక్షకులు ఏవర్గం వారో, వారి అభిరుచులు ఏమిటో కనుగొనడానికి ఒక నమూనా సర్వే చేపటా లని ఆయన సూచించారు. వారి అభిరుచులకు అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించాలని ఆయన అన్నారు.

హైదరాబాద్ దూరదర్శన్ ఇప్పటికీ, గ్రామీణ టి. వి. కేంద్రంగానే వుందని ఆయన అన్నారు. ఈ కేంద్రం పరిధిలో గల 1600 గ్రామాలలో కేవలం 400 కమ్యూనిటీ టి. వి. సెట్లు మాత్రమే పని చేస్తున్నాయని ఆయన చెప్పారు. అనికూడా 1975లో ఉపగ్రహ సహాయంతో ప్రారంభించిన టెలివిజన్ విద్యాబోధనప్రయోగం (స్కైట్)కు సంబంధించినదేనని ఆయన తెలిపారు. జంట నగరాలలో 38,000 టెలివిజన్ సెట్లు వున్నాయని ప్రొ. బషీరుద్దీన్ పేర్కొన్నారు.

టెలివిజన్ ప్రేక్షకులలో తెలుగేతరుల సంఖ్యకూడా గణనీయంగా వున్న విషయం దృష్టిలో వుంచుకొని, కార్యక్రమాలు తయారు చేయాలని ఆయన అన్నారు. తెలుగు కార్యక్రమాలు విజ్ఞానాత్మకంగానే కాకుండా వినోదాత్మకంగా కూడా వుండాలని ఆయన సూచించారు.

ఏ కార్యక్రమాలు ఎప్పుడు ప్రసారమవుతాయో నమ్మకంగా చెప్పలేని అనిశ్చిత స్థితిలో హైదరాబాద్ రేడియో కేంద్రం ప్రతిరోజు కొట్టుమిట్టాడుతుందని, ఆయన విచారం వ్యక్తం చేశారు. కేంద్ర సమాచార ప్రసారశాఖ ప్రచురించే వార పత్రిక, ఆకాశవాణి గత 16 సంచికలను సరిశీలిస్తే అన్ని టి. వి. కేంద్రాలవారు నారీ కార్యక్రమాలు వుండగా, హైదరాబాద్‌కు చెందిన కార్య క్రమాలు కేవలం 4 సంచికలలోనే వున్నాయని, ఇక్కడి టి. వి. కేంద్రాలలో అనిశ్చితవరిస్థితిని ఇది ధృవీకరిస్తుందని ప్రొ బషీరుద్దీన్ అన్నారు.

టెలివిజన్ కార్య క్రమాలలో వైవిధ్యం వుండాలని, బొంబాయి టి. వి. మాదిరి, స్త్రీలు, పిల్లలు, యువకులకు ప్రత్యేక కార్య క్రమాలు వుండాలని ఆయన సలహా ఇచ్చారు.

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సలహాదారు శ్రీ వినోద్‌రావు మాట్లాడుతూ రోజువారీ కార్య క్రమాలకుసంబంధించి టెలివిజన్ కేంద్రాలకు స్వయం నిర్ణయాధికారం ఇవ్వాలని, అప్పుడే కార్యక్రమాల స్థాయి మెరుగవుతుందని అభిప్రాయ పడ్డారు. ఆర్థిక, సాంకేతిక కార్యక్రమాల వల్ల టి. వి. కార్యక్రమాల ప్రమాణాలు తక్కువని ఆయన అన్నారు. టి. వి. వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ కౌశల్ ఎల్. కారా స్వాగతం చెప్పారు.

తుఫాన్ లో 30 మంది మృతి

మెక్సికోసిటి, సెప్టెంబరు 29: మెక్సికోలో వాయవ్య దిశన గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురిశాయి. తుఫాన్ సంభవించింది.

ఈ ప్రాంతంలో తుఫాన్‌ను హెర్‌మైన్ అని అంటారు. మెక్సికో ఉష్ణప్రాంతం. భారీ వర్షాలు, తుఫాన్ కారణంగా కనీసం 30మంది మరణించారని, 1,75,000 ఇళ్లు ధ్వంసం అయ్యాయని ప్రభుత్వఅధికారులువెల్లడించారు.

మెసర్స్. భారత్ ఏజెన్సీస్
7—2—401, అశోక్ నగర్, (మిషన్ స్కూల్ పక్క)
సికిందరాబాదు. 500 003.
ఫోన్: 76593

"నాకూ, నా కొనుగోలుదార్లకు మధ్య ఉన్న విడరాని బంధం వలె, నా బంధం ఫెవికాల్ తో"

ప్రసిద్ధి చెందిన వడ్రంగి ఎస్. ముత్తుస్వామి

నేడు అత్యధిక వాడకంగల సింథెటిక్ రెసిన్ ఎడ్హెసివ్ ఫెవికాల్ వడ్రంగుల ప్రథమ ఎన్నిక. ఫర్నిచర్ తయారుచేయడంలోనూ, డెకొరేటివ్ షీట్స్‌ను అతికించడంలోనూ, వాల్ పేపరు, ఫ్లోర్ టైల్స్‌ను అమర్చడంలోనూ, ఇంకా అనేక రకాలైన అతికింపు పనులలో అద్వితీయంగా ఉపయోగిస్తుంది-ఫెవికాల్. ఫెవికాల్ ప్రత్యేక అవసరాలకు తగినట్లుగా అనేక రకములైన గ్రేడులలో దొరుకుతుంది.



అతికించడంలో, జోడించడంలో ఉత్తమమైనది

ఫెవికాల్
నిపుణులు వాడే ఎడ్హెసివ్

ఇది మరియు ఫెవికాల్ బ్రాండ్ రెండూ పిడిలైట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, పోస్ట్ బాక్స్ నం. 11084, బొంబాయి 400 020 వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్స్ గలవి.

వరదబాధితులకు తగు సహాయం: మల్లికార్జున్ హామీ

శ్రీకాకుళం, సెప్టెంబరు 29: వంశధార వరద బాధితులకు ఆశ్రయం కల్పించడానికి ఎన్నిటార్పాలిన్లు కావలసినా వాటిని సాధ్యమైనంత త్వరగా రైల్వే డివిజన్లు అన్నిటినీ సేకరించి సమకూరుస్తామని కేంద్ర రైల్వే శాఖ సహమంత్రి శ్రీ మల్లికార్జున్ వరదనష్టం పాలైన పాలకొండ తాలూకాలోని వరదానరసింహపురంలో మీడియాతో మాట్లాడుతూ తెల్పారు.

ఆయన శ్రీకాకుళంలో మాట్లాడుతూ, వరద సహాయ కార్యక్రమాలకు ఇండియన్ రైల్వే మహిళా సంస్థ రు. 50 వేలు విరాళం ఇచ్చినట్లు చెప్పారు.

ఉర్లాం నుండి శ్రీకాకుళం వరకు గండ్లు పడిన 16 వంతెనల మరమ్మతు అక్టోబరు 15 నాటికి పూర్తవుతుందని, 11,000 మంది పనిచేస్తున్నారని చెప్పారు. వరద బాధితులకు కూడా పనులు ఇవ్వబడతాయని ఆయన తెల్పారు.

అంతకుముందు శ్రీ మల్లికార్జున్, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ కె.వి.ఆర్. ఎస్. పద్మనాభరాజా తిలారు నుండి ఉర్లాం వరకు రైలు మార్గాన్ని బాగు చేయడాన్ని చూశారు. వారి వెంట పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు, రైల్వేబోర్డు కార్యదర్శి శ్రీ కృష్ణచంద్ర, ఆగ్నేయరైల్వే జనరల్ మేనేజరు శ్రీ సీతానాథ్, కలెక్టరు శ్రీ జి. ఎం. గిర్గ్లాని, పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. గురుస్వామి ఉన్నారు.

తర్వాత కేంద్రమంత్రి వరద దెబ్బతిన్న కొమనపల్లి, అచ్యుతపురం గ్రామాలను సందర్శించారు.

శక్కడకు 30 కి. మీ. దూరంలోని తొండపల్లి గ్రామం ఓబారులో హైదరాబాద్—బెంగుళూరు రోడ్డు మీద వెళుతున్న ఒక లారీని అటవీశాఖ స్టాండింగ్ స్క్వాడ్ అధికారులు ఆటకాయించి లారీలో గల 3243కిలోల ఎర్రచందనం చెక్కలను పట్టుకున్నారు. పట్టిన విలువ లక్షన్నరరూపాయలు వుండగలదని అంచనా. లారీ డ్రైవరున్ను అరెస్టు చేశారు. మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచారు. డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (స్టాండింగ్ స్క్వాడ్) శ్రీ కె. సంతోషసింగ్ పర్యవేక్షణలో ఈ రైడు జరిపారు. ఈ ఎర్రచందనం చెక్కలు కర్ణాటక నుండి ఢిల్లీకి అక్రమంగా రవాణాచేయ బడుతున్నాయని తెలిసింది.

ఇరాన్ విమానదాడుల్లో చనిపోయిన భారతీయుల పేర్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: ఇరాక్ (బస్రాపట్టణం)పై ఇరాన్ యుద్ధ విమానాలు దాడి జరిపిన ఫలితంగా చనిపోయిన 10 మంది భారతీయుల్లో ఆరుగురి పేర్లను నేడిక్కడ విడుదల చేశారు. వారు శ్రీయుతులు ఎ. బి. శాస్త్రి, యూసుఫ్‌ఖాన్, పోనన్న పోశయ్య, శంకరయ్య రాజన్న కోట, సాయబన్న సామన్న, కోట లింగన్న.

తక్కిన నలుగురి పేర్లు తెలియలేదు.

పోలీస్ సిబ్బందిలో అసంతృప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: కేంద్ర రాష్ట్రాల పోలీసు విభాగాల సిబ్బందిలో నానాటికీ అసంతృప్తి పేరుకొని పోవడం గురించి హోం మంత్రిత్వ శాఖకు వివిధవర్గాల ద్వారా సూచనలు అందాయి.

కేంద్ర రహస్య పరిశోధనా విభాగం సిబ్బంది ఏర్పాటు చేసిన సంఘం సెప్టెంబరు 30వ తేదీన నీతాలు తీసుకోవలసిన విజ్ఞప్తి చేసింది.

భ్యూరో ఇటీవల భారీ ఎత్తున జరిగిన బదిలీలు, పోలీసు విభాగం నుండి బ్యూరోకు వచ్చిన అధికారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం కూడా వారి అసంతృప్తికి కారణమని తెలిసింది.

దేశంలో ఒక ప్రధాన బ్యూరోసిబ్బంది వర్గం ఒకటి ఢిల్లీలో తమ వినతిపత్రాలు లయాల వద్ద ధర్నాలు కూడా జరిపింది.

కేంద్ర నేర పరిశోధనా విభాగం [illegible] గులు కూడా ఇటీవల ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. కేంద్ర పారిశ్రామిక భద్రతాదళంలో కూడా కొన్ని స్థానాలలో స్థితి సంతృప్తికరంగా లేనట్లు తెలిసింది.

దేశంలో సుమారు నాలుగు రాష్ట్రాలలో పోలీసు సంఘాల కార్యకలాపాలపట్ల కేంద్ర హోంమంత్రిత్వ శాఖలో తీవ్రసంచలనంగా ఉంది. గత సంవత్సరం పంజాబు, హర్యానా, వంటి రాష్ట్రాలలో కేంద్ర రిజర్వు పోలీసు పారిశ్రామిక భద్రతాదళంలో వ్యాపించిన క్రమ శిక్షణా రాహిత్యం తీవ్రరూపం దాల్చింది. (హి. స.)

రోమియోలు అరెస్టు

ప్రకాశం, సెప్టెంబరు 29: స్కూలు ప్రభుత్వ కళాశాల వద్ద అమ్మాయిలకు ఏడిపిస్తున్న [illegible] యువకుణ్ణి ఆ[illegible] ఈవ్‌టీజ్ స్క్వాడ్ [illegible] సింధుశ్రీవాస్తవ పట్టుకున్నారు. అతన్ని అనక జైల్లో [illegible] చేర్పించారు.

జనవరిలో ప్రపంచ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: భారత్‌లో జరుగనున్న 8వ ప్రపంచ చలనచిత్రోత్సవం పోటీ విభాగంలో 50 శాతం నుంచి కనీసం 24 కథాచిత్రాలు 24 వ్రాస్తు నిడివి చిత్రాలు పాల్గొంటాయని రేడియో సమాచార మంత్రి శ్రీ సాదే ఫిలిం పరిశ్రమలలో జరిగిన ఇష్టాగోష్ఠి సమావేశంలో వెల్లడించారు.

జనవరి 3 నుంచి 17 వరకు ఢిల్లీలో ఈ ఉత్సవం భారత చలనచిత్ర పరిశ్రమ సహకారంతో జరుగుతుందని సూచించారు. ఎంట్రీలను ముందుగా ఒక బృందం పరిశీలిస్తుందని చెప్పారు. 100 మంది విదేశీ ప్రతినిధులు కూడా హాజరు కాగలరని ఆశిస్తున్నామన్నారు.

గత రెండేండ్లుగా ప్రశంసలు పొందిన అవార్డులు సంపాదించిన సుమారు 70 చిత్రాలు కూడా సమాచార విభాగం క్రింద ప్రదర్శించబడుతాయని వివరించారు. అయితే ఇదివరకే మన దేశంలో గౌరవాదరణలు పొందినవి మినహాయించబడగల వన్నారు.

"పరిశ్రమ"గా గుర్తింపుపై తీవ్ర పరిశీలన

ఫిలిం పరిశ్రమను ఒక సంఘటిత "పరిశ్రమ"గా గుర్తించే విషయమై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని శ్రీ సాదే సభలో చెప్పారు. చలన చిత్రాలకు కూడా హోటళ్లకు ఇచ్చే మోస్తరుగా బ్యాంకులు తనిఖీల పెట్టుబడి సంస్థలు బుణాలు ఇచ్చే అవకాశం వుంటుందని అన్నారు. ఫిలిం నిర్మాతలకు, సినిమాహాళ్లు నిర్మాణానికి, చిత్రాల పంపిణీకి ఇచ్చే బాంకు బుణాలకు హామీ నివ్వడంలో జాతీయ ఫిలిం అభివృద్ధి సంస్థ ముఖ్యమయినపాత్ర నిర్వహించగల దన్నారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో కనీసం 150 థియేటర్ల నిర్మాణానికి పథకం చేపట్టాలని ఈ సంస్థ సంకల్పించిందని వివరించారు.

—:o:—

దేశ ఆర్థిక పరిస్థితి మెరుగు

మణిపాల్, సెప్టెంబరు 29: దేశఆర్థిక పరిస్థితి మెరుగుపడిన లక్షణాలు కనిపిస్తున్నాయని రిజర్వు బాంకు గవర్నరు శ్రీ ఐ. జి. పటేల్ అన్నారు. జులై మధ్య నుంచి ధరలమూటి ఇంచుమించు మార్పు లేకుండా నిలిచి వుందని చెప్పారు.

పత్రికలవారితో మాట్లాడుతూ చమురు ధరలు పెరిగిన కారణంగా విదేశీ నూరకం చెల్లింపుల పరిస్థితిమాత్రం అంత బాగాలేదని ఆయన అన్నారు. విదేశీ నూరకం నిల్వలు తగ్గాయని చెప్పారు.

నవంబరు, డిశంబరు, జనవరి మాసాలలో వ్యవసాయోత్పత్తుల ధరలు తగవచ్చునని, అయితే పారిశ్రామికోత్పత్తుల ధరలు మాత్రం తగ్గలేపని ఆయన అన్నారు.

సామాజిక బాధ్యతలను నిర్వహించేబాంకులు లాభాలార్జించడం సాధ్యమా అని ప్రశ్నించగా వాటిని వాణిజ్య పద్ధతిలోనే సక్రమంగానిర్వహించడం అవసరం అన్నారు. 1981 చివరకు ప్రతి 20 వేల జనాభాకు ఒక బాంకు బ్రాంచి ఉండాలనే లక్ష్యం సాధించబడగలదని చెప్పారు. తూర్పు యు. పి., బీహారు రాష్ట్రాలలోని మారుమూల ప్రాంతాలను బాంకింగ్ కార్యకలాపాలు విస్తరించాలని ఈ విషయమై మూడు వాలుగు నెలల్లో ఒక నిర్ణయం చేస్తారని అన్నారు.

పోలీసు అధికారులపై చీరాలకార్మికసంఘం ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 29: చీరాల సమీపంలోని జాండ్ర పేట వద్ద గంగోరమండల్ ఆగ్రో ప్రొడక్ట్స్, ఆయిల్స్ కర్మాగారం (కేపిల్) కార్మికులపై గత ఏడాది జూన్‌లో జరిగిన కాల్పులకు బాధ్యులైన హంతకులు, యాజమాన్యంతో కుమ్మక్కు అయిన పోలీస్ అధికారులపై కేసులు పెట్టాలని ఆ కర్మాగారం కార్మికుల సంఘ అధ్యక్షుడు శ్రీ వి. రామారావు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కాల్పుల అనంతరం యాజమాన్యంచే ఉద్యోగాల నుండి అన్యాయంగా తొలగింపబడిన 50 మంది కార్మికులను పాత వేతనాలతో సహా తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని శ్రీ రామారావు ఇక్కడ ఆదివారంనాడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కోరారు.

తమ కోర్కెల సాధనకై కార్మికుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. లక్ష్మీనారాయణ ఈ నెల 23వ తేదీ నుండి ఇక్కడ సచివాలయం సమీపాన అమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు.

ఈ కర్మాగారానికి 12 మంది డైరెక్టర్లు ఉండగా, అందులో ఒకరు తప్ప మిగతా వారంతా మిలటరీ అధికారులేనని, రిటైర్డ్ మేజర్ కెప్టెన్ శ్రీ జలగం రామారావు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారని శ్రీ రామారావు తెలిపారు.

ఈ కర్మాగారం 1977 లో ఉత్పత్తిని ప్రారంభించిందనీ, ఇందులో సుమారు 500 మంది కార్మికులు పని చేస్తున్నారని ఆయన చెప్పారు.

గత ఏడాది జూన్ 16వ తేదీన పోలీసు అధికారులతో కుమ్మక్కై కర్మాగారం మేనేజర్ తుపాకి, రివాల్వర్‌తో కార్మికులపై కాల్పులు జరిపారనీ, ఫలితంగా శ్రీ ఎస్. ఆశీర్వాదం అనే కార్మికుడు మరణించాడనీ, తనతోబాటు మరో కార్మికుడు శ్రీ నాగార్జునరావుకు తూటా గాయాలు తగిలాయని శ్రీ రామారావు ఆరోపించారు. కార్మికులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించారన్నారు.

ఈ సంఘటనపై రెవెన్యూ డివిజనల్ అధికారి విచారణ జరిపి, ఈ ఏడాది జూలైలో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారని, నివేదికపై చర్య తీసుకోవలసిందిగా కార్మికసంఘ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరినప్పటికీ, ఆ విషయమై ఇంతవరకు ఏ విధమైన చర్య తీసుకోలేదని ఆయన సేర్కొన్నారు.

కార్మికులపై బనాయించిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలనీ, తమ శరీరంలో ఉన్న ఖాళీ తూటాలను నిపుణులైన వైద్యులచే నలికి తీయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

పెండికి ముందు — తర్వాత

వ్యక్తిగతపక్క రోగములకు శాస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యువ్వనమునకు ఉత్తమ చికిత్స చేయబడును. 30సం. అనుభవంగల భారతప్రభుత్వాస్పెషలిస్ట్

Dr. RAI (Govt. Regd.)

సమయం : ఉ. 8 గం. నుండి 1 గం. వరకు, సా. 4 గంనుండి రా. 9.30 గంవరకు ఆదివారము సెలవు లేదు. పేషెంట్

రాయ్ మెడికల్ హోల్

సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీస్ ఎదురుగా సికింద్రాబాద్.— ఫోన్ : 76795.



విజయవంతమైన 11 వ సంయుక్త వారం

రోజు 3 ఆటలు: 2.30, 6.00 & 9:00

వెంకటేశ్ ఎ/సి—హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్
అలంకార్ వరంగల్ | నటరాజ్ కరీంనగర్
రాఘవమహల్ ఖమ్మం
అశోక్ నిజామాబాద్
నవీన్ వరంగల్

(మధ్యాన్న బుకింగ్)

అడ్వాన్సు బుకింగ్:—అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 నుండి మ. 1 గంట వరకు. & సా. 4 నుండి 5 గంటల వరకు కలదు.

నేడే చూడండి ! నేడే చూడండి !

రోజూ 3 ఆటలు: 2—15, 6—00, 9—00

"శ్రీదేవి" మరియు "సత్యం 70 ఎం.ఎం"లో : 2.45 6.45 9.30

సుభాష్ ఏ/సి—హైదరాబాద్ | మీరా ఏ/సి—కైరతాబాద్ | సత్యం 70 ఎంఎం ఏ/సి—అమీర్‌పేట్
శ్రీదేవి ఏ/సి—చిలకలగూడ | అంజలి సికింద్రాబాద్ | దుర్గాకళామందిర్ వరంగల్
వినోదా ఖమ్మం | జయలక్ష్మి నిజామాబాద్

అడ్వాన్సు బుకింగ్:—సుభాష్ మీరాలలోనూ రోజూ ఉ. 11 నుండి మ. 1 గం. వరకు, సా. 4 నుండి 5 గంటల వరకు కలదు.



వరదబాధితులకు తగు సహాయం: మల్లికార్జున్ హామీ

(పేజీ 16 నుండి)

వరద సహాయ కార్యక్రమాలకు ఇండియన్ రైల్వే మహిళా సంస్థ రు. 50 వేలు విరాళం ఇచ్చినట్లు చెప్పారు.

ఉర్లాం నుండి శ్రీకాకుళం వరకు గండ్లు పడిన 16 వంతెనల మరమ్మతు అక్టోబరు 15 నాటికి పూర్తవుతుందని, 11,000 మంది పనిచేస్తున్నారని చెప్పారు. వరద బాధితులకు కూడా పనులు ఇవ్వబడతాయని ఆయన తెల్పారు.

అంతకుముందు శ్రీ మల్లికార్జున్, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ కె.వి.ఆర్. ఎస్. పద్మనాభరాజా తిలారు నుండి ఉర్లాం వరకు రైలు మార్గాన్ని బాగు చేయడాన్ని చూశారు. వారి వెంట పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు, రైల్వేబోర్డు కార్యదర్శి శ్రీ కృష్ణచంద్ర, ఆగ్నేయరైల్వే జనరల్ మేనేజరు శ్రీ సీతానాథ్, కలెక్టరు శ్రీ జి. ఎం. గిర్గ్లాని, పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎం. గురుస్వామి ఉన్నారు.

తర్వాత కేంద్రమంత్రి వరద దెబ్బతిన్న కొమనపల్లి, అచ్యుతపురం గ్రామాలను సందర్శించారు.

భారత ప్రభుత్వము

తపాలా శాఖ

యువతుల వద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజి పనిముట్లు సర్వీసులతోసహా నిర్మించు పనికి అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పిఅండ్‌టి సివిల్ డివిజన్ నెంబరు II, హైదరాబాద్—500027 వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 2,82,770. ధరావత్తు రు. 7,069. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 31—20. టెండరు జారీనకు ఆఖరుతేదీ 8—10—80. టెండరు డాక్యుమెంట్లజాబితాకు జాబితాలోనున్న నిదర్శనము, ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్‌సర్టిఫికేట్ నుంకాంట్రాక్టర్లుదాఖలు పరచవలయును. టెండర్లు తేది 10.10.80 నాడు మధ్యాహ్నము 3.00 గంటల వరకు అందుకొనబడి, అదే రోజున సాయంకాలం 3.30 గంటలకు తెరువబడును.

davp 710 (940)/80

అవినీతికి పాల్పడిన అధికారి సస్పెన్షన్

కర్నూలు, సెప్టెంబరు 29: నియ్యం అక్రమంగా రవాణా చేసినందుకు కర్నూలు, ఇతర నిత్యావసర సరుకులను గోల్‌మాల్ చేసినందుకు కర్నూలు సూపర్‌బజార్ పూర్వపు మేనేజింగ్ డైరెక్టరు యు. వాసుదేవాచారిని పదవినుండి తొలగించారు.

పౌగాకు బోర్డు
గుంటూరు - 522007
కావలెను
సూపర్‌వైజరు (పబ్లిసిటి అండ్ పబ్లిక్ రిలేషన్స్)
వేతనం స్కేలు : రు. 1100—50—1600.
అర్హతలు మరియు అనుభవం

1. ఒక పై సెకండ్ క్లాసు డిగ్రీతో పాటు ఒక పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా, జర్నలిజంలో ఒక డిప్లొమా.
2. పబ్లికేషన్స్/ప్రెస్ పబ్లిసిటీ రంగంలో గౌరవనీయమైన హోదాలో కనీసం 5—6 సంవత్సరముల అనుభవం తప్పనిసరిగా వుండాలి.
3. ఎకనామిక్ డేటా ఎన్‌రైజు చేయటంలో తగిన శిక్షణ పొందియుండవలెను.
4. పబ్లిసిటీ కంపైన్స్, పబ్లిక్ రిలేషన్ వర్కు, తగినంత సమర్థత ఉండాలి. వ్యాసములు, పత్రికలు వ్రాయగల నేర్పు వుండాలి.
5. మేలాలు/ప్రదర్శనలు భారతదేశంలోను, విదేశాలలోను నిర్వహించిన అనుభవం వుండవలెను.

వయసు రమారమి 40 సంవత్సరాలు. షె.కు./షె.తె. వారికి 5 సంవత్సరములు సడలింపబడును.

ఆసాధారణమైన యోగ్యతలు గల వారి విషయంలో హెచ్చు ప్రారంభ వేతనము యిచ్చుటకు పరిశీలింపబడును.

సాధారణ కాగితంపై వయసు, అర్హతలు, అనుభవం, తీసుకున్న వేతనం, కోరుతున్న వేతనం మొదలయిన వివరాలతో దరఖాస్తులు పాగాకు బోర్డు పేర్ల రు. 10 లకు పోస్టల్ ఆర్డరును జతపర్చి ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు పాగాకు బోర్డు, లక్ష్మీపురం, గుంటూరు — 522007 వారికి 16—10—1980 లోపున అందునట్లు పంపవలెను. లోగడ మా ప్రకటనను గురించి దరఖాస్తు చేసి వున్న వారు మరల దరఖాస్తు చేయనవసరంలేదు.

గవర్నమెంట్/పెమి—గవర్నమెంట్, పబ్లిక్ రంగంలోని సంస్థలలో పనిచేస్తున్న వ్యక్తులు తమ పై అధికారుల ద్వారా దరఖాస్తు చేయవలెను.

ఇంటర్వ్యూకు పిలిచిన అభ్యర్థులకు నమూనా మార్కులలో II తరగతి రైలు చార్జీలు చెల్లించబడును.

ఏ విధంగా మభ్యపుబడి వివియోగించిన జారీచేసిన అర్హతకాగలదు.

విద్యార్థులకు ఎన్.సి.సి. శిక్షణ ఆవశ్యకత

హనుమకొండ, సెప్టెంబరు 29: విద్యార్థులకు ఎన్. సి. సి. శిక్షణ ఒకప్రత్యేక ఉద్యోగంగా ఉన్నదని, ముఖ్యంగా సైన్యంలో కమిషన్డ్ ఆఫీసర్లుగా చేరదలచుకున్న వారికి ఈశిక్షణ ఎంతో ఉపకరిస్తుందని ఎన్. సి. సి. గ్రూప్ హెడ్ క్వార్టర్స్ (వరంగల్) కెప్టెన్ ఆర్. కె. తివారీ పేర్కొన్నారు. ఎన్. సి. సి. కేడెట్లు పౌరులకు పామోలిన్ సరఫరా చేయబడు చక్కని పౌరులుగా రూపొందగలరని ఆయన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాడెట్ శిక్షణ తరగతిలో మాట్లాడుతూ చెప్పారు.

వర్తమానసంవత్సరంలో ఈ కళాశాలవరకు విద్యార్థులు 153మంది ఎన్. సి. సి. శిక్షణ పొందుతున్నారు.

భవిష్యత్తులో పైకిరావడానికి, ఉత్తమ పౌరులుగా రూపొందడానికి ఈ శిక్షణను సద్వినియోగ పరచుకోవలసిందిగా కెప్టెన్ ఉద్బోధించారు. ఎన్. సి. సి. శిక్షణ వల్ల క్రమశిక్షణ, సౌశీల్యం, కర్తవ్య పరాయణత్వం నాయకత్వ లక్షణాలు అలవడతాయనీ, విస్తార్ణ సేవాభావం, నిజాయితీ, చొరవవంటి లక్షణాలు కూడా సంపాదిస్తాయని అన్నారు.

తొలుత వరంగల్ ఎన్. సి. సి. గ్రూప్ హెడ్ క్వార్టర్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేజర్ ఎన్. ఎన్. దావలా స్వాగతంచెప్పారు.

పామోలిన్ సరఫరా

పంచదార రేషన్‌కార్డులమీద వరంగల్ పౌరులకు పామోలిన్ సరఫరా చేయబడుతుందని జిల్లా కలెక్టర్ ఒక పత్రికా ప్రకటనలో సేర్కొన్నారు.

వరంగల్ జిల్లా

సిమెంట్ సరఫరా

వరంగల్ అర్బన్ తాలూకా తహసిల్దార్ తప్ప జిల్లాలో అందరు తహసిల్దార్లకు 500 బస్తాల వరకు సిమెంట్ సరఫరా పర్మిట్లు జారీ చేసేందుకు అధికారంఇవ్వబడినట్లు జిల్లాకలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

వరంగర్ అర్బన్ తాలూకాలో మాత్రం దరఖాస్తులను వరంగల్ ఆర్. డి. వో. మంజూరు చేస్తారు. జిల్లా మొత్తంమీద 500 బస్తాల కన్నా ఎక్కువ సిమెంట్ కావలసిన సందర్భంలో జిల్లా సరఫరా అధికారి పర్మిట్లు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు.

ఇవాళ ఓ మూడు చక్రాల సైకిల్... రేపు కావాలిస్తుంది ఓ స్కూటర్
వాటిని సమకూర్చు నేందుకు వీలు
మీ ఆత్మీయతతోపాటు స్టేట్ బ్యాంక్ తోడ్పాటుంటే చాలు.

పిల్లల అవసరాలు...క్షణ క్షణం మారేవి.
పెద్దల కోరికలు. ఏనాటికీ మారనివి
తాము ప్రేమించే వాళ్ళకి కావాల్సింది ఇవ్వాలని, వాళ్ళని సంతోష పెట్టాలని.
ఏ త్యాగానికైనా వెనుదీయకుండా, ఎంతటి త్యాగానికయినా తయారై.
తమ ఆత్మీయుల కళ్ళల్లో వెలుగు రేఖలు చిందగా చూడాలనే కోరిక.
ఆ ఫలితంగా కలిగే ఆనందం చాలు వారికి.

మీరూ, మీ పిల్లల్ బాల్యంతో మమేకంగా గడపేందుకు, వారికి ఏ బాధాలేని భవిష్యత్తుకోసం స్టేట్ బ్యాంక్‌లో పొదుపు చేయండి.
మీ వద్దనున్న పత్రికలా నిజమయేందుకు ఒక్కొక్క పథకం ఉంది.
మీ కలల నిజమయేందుకు ఇన్నుదెన్న, ఆలోచించి ఏర్పాటు చేయబడినవే మా విస్తృతమైన పథకాలు. మీ పిల్లల్ వర్తమానానికి భవిష్యత్తుకు ఉదయగానిలిచి ఇవి.

రిజర్వేషన్ అకౌంట్ ప్లాన్ (తరగి మదుపు ప్రణాళిక), రికరింగ్ డిపాజిట్ స్కీమ్ (క్రమపద్ధతిలో పొదుపు పథకం), సేవింగ్స్ ఎకౌంట్ (పొదుపు ఖాతా), టర్మ్ డిపాజిట్ (కాలపరిమితి డిపాజిట్), మైనర్స్ ఎకౌంట్ (మైనర్ల ఖాతా), ఇన్‌కం డిపాజిట్, పెరియడిక్ పెన్షన్ ప్లాన్ (నిరంతరం పింఛను ప్రణాళిక), క్యాష్ సర్టిఫికేట్ స్కీమ్ (క్యాష్ సర్టిఫికేట్ పథకం).

పొదుపు చేసేందుకు
స్టేట్ బ్యాంక్
భారతదేశంలో అత్యంత పెద్దదైన బ్యాంక్

CHAITRA-SBI-623-TEL

ఫెర్నాండెజ్ పర్యటన

లోక్‌దళ్ నాయకులు శ్రీ జార్జి ఫెర్నాండెజ్, పార్లమెంటు సభ్యుడు పారీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సత్యనారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నట్లు వరంగల్ జిల్లా లోక్‌దళ్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు..

వరంగల్ ఇస్లామియా గ్రౌండ్‌లో 30వ తేదీ సాయంత్రం జరుగుతుందని శ్రీ ఫెర్నాండెజ్, శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రభృతులు పాల్గొంటారని తెలియజేశారు.

బి. ఫార్మ్ పరీక్షలు

బి. ఫార్మ్ 3, 4 సంవత్సరాల 1వ సెమిస్టర్ ఎక్స్ కేండిడేట్ పరీక్షలు 1980 అక్టోబరు నవంబరులో జరుగుతాయి. లేట్‌ఫీజు లేకుండా అక్టోబరు 6 వరకును, 5 రూపాయలు లేట్ ఫీజుతో అక్టోబరు 13వ తేదీ వరకును ఫీజు కట్టవచ్చు. పరీక్షల తేదీ తరువాత వెల్లడించబడుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం పత్రికా ప్రకటన తెలుపుతోంది.

బి.ఏ, బి. ఎస్. సి. బి. కాం. పరీక్షలు

బి. ఏ. బి. ఎస్‌సి, బి. కాం, 1, 2, 3 సంవత్సరాల ఎక్స్‌కాండిడేట్లు, ఇంప్రూవ్‌మెంట్ కాండిడేట్లు దరఖాస్తు పెట్టడానికి ఫీజు చెల్లించడాని గడువు పొడిగించినట్లు కాకతీయ విశ్వ విద్యాలయం పత్రికా ప్రకటన తెలుపుతోంది.

లేట్‌ఫీజు లేకుండా సెప్టెంబరు 29 దాకాను, లేట్‌ఫీజు 5 రూపాయలతో అక్టోబరు 6 దాకాను ఫీజు చెల్లించవచ్చు.

హైదరాబాద్ టి.వి.

మంగళవారం 30-9-80

ఫిలింస్ డివిజన్, డాక్యుమెంటరీ, ఆరోగ్యమే మహాభాగ్యం, జానపద వినోదిని, వార్తా [illegible]

తిరుమలలో మంచినీటి ఎద్దడి

తిరుపతి, సెప్టెంబరు 29 తిరుమలలో మంచినీటి కొరత ఏర్పడింది ఇక్కడ ఉండే ప్రజలకు, వచ్చే యాత్రికులకు రోజూ 6 లక్షల గాలన్ల నీరు అవసరం కాగా, ప్రస్తుత 2.6 లక్షల గాలన్ల నీరే లభిస్తోంది. పక్షం రోజులలో వర్షాలు పడకపోతే ఈ మాత్రమైనా నీరు సరఫరా కాదనే భయాన్ని అధికారులు వెల్లడించారు.

అక్టోబరు 10 నుంచి ప్రారంభం కానున్న, నవరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే యాత్రికుల రద్దీకి తగినట్లు నీరు సరఫరా చేయడం [illegible]